Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

శనివారం, 21 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 98 | పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

IRS PUBLICATIONS
irspublications12@gmail.com



## నెయ్యి నాణ్యతలో రాజీ లేదు

❖ స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి లడ్డూ ప్రసాదాల తయారీ ❖ టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామలరావు

# ప్రతి ఇంటికీ... ప్రభుత్వ ఫలాలు

## 'ఇది మంచి ప్రభుత్వం'లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు


- ❖ అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు
- ❖ కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్
- ❖ తప్పులు చేసి ఎదురుదాడి చేస్తే చూస్తూ ఊరుకోం
- ❖ వెంకన్న లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు
- ❖ తిరుమల పవిత్రతను పూర్తిగా దెబ్బతీశారు

**మద్దిరాలపాడు-సూర్య వాస్తవం:** ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందాలి...ప్రతి కుటుం బానికి సంక్షేమం అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గా లతో గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు యజ్ఞంలా పని చేస్తున్నామని, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ 1గా చేసి చూపుతామని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా,

- మిగతా 2లో..




## అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్



**వార్ధా-సూర్య వాస్తవం:** ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో అత్యంత అవినీతికర పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్‌నేనని మోడీ విమర్శించారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సభలో మోడీ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తెలంగాణాలోని రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసింది. కానీ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఆ పార్టీ రైతుల్ని పట్టించుకోలేదు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారని మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. నేడు మనం చూస్తున్న కాంగ్రెస్ పార్టీ, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని మోడీ అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైంది. ఆ పార్టీలో దేశభక్తి అనే శ్వాస

- మిగతా 2లో..

# ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం ఓ వరం

## - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**తిరుపతి-సూర్య వాస్తవం**

ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకం కుల వృత్తులు చేసుకునే వారికి ఒక గొప్ప వరమని.. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ పథకం ప్రారంభమై ఏడాది పూర్తి కావడంతో మహారాష్ట్ర నుంచి ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో అన్ని రాష్ట్రాలలోని పలు జిల్లాలతో అనుసంధానమై తమ సందేశాన్ని అందించారు. ఈ నేపథ్యంలో ఎంఎస్ఎంఈ, న్యాక్, నైపుణ్య అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్థానిక తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవుడు ప్రాణం పోసి మనిషిని సృష్టిస్తే ఎంతో



నైపుణ్యంతో అద్భుతమైన కళాఖండాల్ని తయారు చేసి వాటికి జీవకల ఉట్టిపడేలా చేసే సృష్టికర్తలు మీరేనని.. భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలో లక్షల మందికి చేతి వృత్తులపై ఆధారపడిన వారికి అండగా నిలిచే ప్రయత్నం ప్రధాని నరేంద్ర మోడీ చేశారన్నారు. గ్రామాల సాధికారికతకు చేతివృత్తుల వాళ్లే ప్రధానమని తెలిపారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం ఘనమైన వారసత్వ సంపదను పరిరక్షించుకోవడం

- మిగతా 2లో..

## నేడు ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ప్రమాణం

### ముఖేష్ అహ్లావత్‌సహా ఐదుగురికి మంత్రి పదవులు



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి శనివారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. అదే రోజున మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరిలో నలుగురు పాత మంత్రులు గోపాల్ రారు, సౌరభ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, ఇమ్రాన్ హుస్సేన్ ఉన్నారు. ఎమ్మెల్యే ముఖేష్ అహ్లావత్‌కు కొత్తగా మంత్రి పదవి లభించనుంది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని సుల్తాన్‌పూర్ మజ్రా నియోజకవర్గం ఎమ్మెల్యే ముఖేష్ అహ్లావత్‌తో భర్తీ చేయనున్నారు. ఏప్రిల్‌లో ఆప్ పార్టీకి, మంత్రి పదవికి రాజ్ కుమార్ ఆనంద్ రాజీనామా చేశారు. శనివారం గరిష్టంగా ఏడుగురు ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటి వరకూ సిఎంసహా ఆరుగురు పేర్లను ఆ పార్టీ ప్రకటించింది.

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## తిరుమల లడ్డూ కల్తీపై నివేదిక ఇవ్వండి : జెపి నడ్డా

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:**

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న వార్తలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో లడ్డూ కల్తీ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కేంద్రం కోరింది. శుక్రవారం లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడితో మాట్లాడినట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖామంత్రి జెపి నడ్డా తెలిపారు. లడ్డూ కల్తీ వ్యవహారానికి సంబంధించి ఇప్పటివరకు ఉన్న సమాచారాన్ని పంపాలని కోరినట్లు నడ్డా వివరించారు.



ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ అంశంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు నడ్డా వెల్లడించారు.

## హర్యానా ప్రభుత్వం పదేళ్లుగా నిద్రపోతోంది

**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం:** హర్యానాలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపిలు పోటాపోటీగా ఆ రాష్ట్ర ప్రజలకు హామీల వర్షం కురిపించాయి. తాజాగా శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హర్యానా ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికి సంబంధించిన వీడియోను ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు. 'నిరుద్యోగం, ద్రవ్యోల్బణం రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. హత్యల్లో, కిడ్నాపింగ్‌లో హర్యానా నెంబర్ వన్‌గా ఉంది. రైతులకు

- మిగతా 2లో..



## అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)
లేదు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని మోడీ ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే. వారే అత్యంత అవినీతిపరులని మోడీ విమర్శించారు. మహారాష్ట్రలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయి. మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకుంది. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోడీ అన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వానికి ఉందని మోడీ తెలిపారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని. కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు మోడీ చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

## ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం ఓ వరం

(మొదటిపేజీ తరువాయి)
కోసం వారికి భరోసా ఇచ్చి అండగా నిలబడేలా కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. 18 రకాల చేతి వృత్తులపై లబ్ధిదారులను గుర్తించి వారికి చేయూనందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ చేతి వృత్తుల వారికి 5 శాతం వడ్డీతో రూ.2 లక్షలు ఆర్థిక సహాయం ప్రధానమంత్రి చేతుల మీదుగా అందించడం సంతోకరమన్నారు. జిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కలంకారీ ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎంతో అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో అమలుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద మన జిల్లాలో 43,287 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. మూడు విభాగాల్లో వెరిఫికేషన్ పూర్తి అయినటువంటి వారు 12,394 ఉన్నారని తెలిపారు. 13 ట్రైనింగ్ సెంటర్లలో 9,744 మంది ఇప్పటివరకు శిక్షణ పూర్తి చేసుకున్నారన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. అలాగే యూనియన్ బ్యాంకు ఎల్డీఎం ద్వారా 1392 మందికి మంజూరైన రుణాల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(స్కిల్ డెవలప్మెంట్ ఏడీజీ నాక్) దినేష్ కుమార్, యూనియన్ బ్యాంకు డీజీఎం రాంప్రసాద్, డీఐసీ జీఎం ప్రతాపరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ప్రభావతి, ఎల్‌డీఎం విశ్వనాథ్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ సతీష్ , బీజేపీ నాయకులు భానుప్రకాష్, కోలా ఆనంద్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## హర్యానా ప్రభుత్వం పదేళ్లుగా నిద్రపోతోంది

(మొదటిపేజీ తరువాయి)
ఎంఎస్‌పి లభించలేదు. దానికిబదులుగా వారి కోసం నల్లచట్టాలు వచ్చాయి. హర్యానా ప్రభుత్వం గత పదేళ్లుగా నిద్రపోతోంది. ప్రజలారా మీరు మేల్కొండి! కాంగ్రెస్ లావో.. హర్యానా బచావో' అని ఖర్గే వీడియోలో పేర్కొన్నారు. కాగా, తాజాగా కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉచిత వైద్యం 25 లక్షల వరకు పెంచుతూ హామీ ఇచ్చింది. బిజెపి 10 లక్షల వరకే ఉచిత వైద్యాన్ని అందించనున్నట్లు మేనిఫెస్టోలో తెలిపింది. మహిళలకు నెలకు రూ. రెండు వేల రూపాయలు అందజేస్తామని కాంగ్రెస్ ప్రకటిస్తే.. బిజెపి కేవలం వంద

# ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు

(మొదటిపేజీ తరువాయి)
మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితులు, యోగ క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.



**బలవంతంగా సభలకు రావాలనే వేధింపులు లేవు**

"నేను చాలా మంది సీఎంలను చూశాను కానీ...గత ప్రభుత్వంలో ఉన్నటువంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడైనా ప్రజల మధ్యకు వచ్చారా.? మీ సమస్యలు అడిగి తెలుసుకున్నారా?పరిష్కరించారా? ఎక్కడికన్నా వెళ్తే ఆ పరిసరాల్లో చెట్లు నరికించేవారు...ప్రజలు ఎవరూ చూడకుండా పరదాలు కట్టించేవారు. ఇష్టమున్నా, లేకున్నా ప్రజలు ఆయన సభలకు రావాలి. లేదంటే ఇంటికి వచ్చే నీళ్లో, రేషన్ కట్ చేస్తారు. ఆ అరాచకాలన్నీ భరించలేక ప్రజలు వారి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారు. పాలనలో మార్పులు తీసుకొచ్చి, ప్రజలకు మరింత సేవ అందించాలని నేను, నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నరేంద్రమోదీ నిర్ణయించుకున్నాం. ఈ గ్రామంలోనే ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి కలిసి సమస్యలు తెలుసుకున్నాను. మీ సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించడానికే మీ వద్దకు వస్తున్నా. పఠాన్ ఖాజావలి అనే వ్యక్తి ఇంటికి వెళ్లా...ఆయనకు తల్లి, భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అతని తల్లికి రూ.4 వేలు పెన్షన్ వస్తోంది. కానీ ఆర్థిక ఇబ్బందులతో వారి ఇద్దరి బిడ్డలను చదివించలేకపోయారు... వారిని ప్రభుత్వమే చదివిస్తుంది. ఖాజావలి కుటుంబానికి 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరైంది...2 బిల్లులు కూడా మంజూరు చేశాం. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.65,150 బిల్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు...ఆ డబ్బులను మీ అందరి సమక్షంలో వారి కుటుంబానికి ఇస్తున్నాం. దేశంలోనే మొదటిసారిగా ఎన్టీఆర్ పింఛన్ల విధానాన్ని రూ.35 లతో ప్రారంభించారు. తర్వాత దాన్ని నేను రూ.70 లకు పెంచాను. 2014లో అధికారంలోకి రాగానే మళ్లీ రూ.2 వేలకు పెంచాను. ఇప్పుడు రూ.4 వేలకు పెంచాను. యేడాదికి సుమారు రూ.35 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు అవుతోంది. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల పింఛన్లు కూడా కలిపి జూలైలో రూ.7 వేలు అందించాం. 1వ తేదీన సెలవు రోజు వస్తే ఉద్యోగులు, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఒకరోజు ముందే పింఛన్లు ఇచ్చాం. పేదల సేవలో భాగంగా ప్రతి పేదవాడి ఇంటికి వెళ్లి కష్టాలు తెలుసుకునేలా పింఛన్ల కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పెన్షన్లను గత ప్రభుత్వం అస్తవ్యస్థంగా తయారు చేశారు. దొంగ సదరం సర్టిఫికేట్లు తెచ్చుకుని వికలాంగుల కోటాలో పింఛన్లు తీసుకున్నారు. అర్హులందరికీ పింఛను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కానీ తప్పుడు సర్టిఫికేట్లతో లబ్ధిపొందాలని చూస్తే చర్యలుంటాయి...డాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఉద్యోగాలకు ఎసరు వస్తుంది. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉంది. గత ఐదేళ్లు ఊరికో సైకో తయారయ్యాడు. ఎదురుదాడి చేస్తే భయపడటం కాదు...తాటతీస్తా.

**ఇల్లులేని ప్రతి కుటుంబానికి సొంతిల్లు నిర్మాణం**

'ఈ గ్రామంలో 200 కుటుంబాలకు ఇళ్లులేవు... వారందరికీ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. తద్వారా బలహీన వర్గాలు కూడా ఆర్థికంగా బలపడతాయి. మేము అనుకుంటే 2 లక్షల మందితో సభలు పెట్టొచ్చు...కానీ గ్రామ స్థాయిలో అయితే నేరుగా మిమ్మల్ని కలవొచ్చు. నేను వచ్చింది మిమ్మలన్ని చూడటానికి...ఎటువంటి ఆర్భాటాలు, హంగులు లేకుండా వచ్చా. ఆర్భాటాలు చేస్తే ఏమీ రాదు. నేను చేసే పనులతో మీ జీవితాల్లో మార్పులు రావాలనేదే ఆలోచన. గాడి తప్పిన పాలన గాడిన పెడుతున్నాం. ప్రజలు నమ్మి 93 శాతం సీట్లు ఇచ్చి గెలిపించారు. ప్రజలు గెలవాలి...రాష్ట్రాన్ని నిలబెట్టాలి...మీ భవిష్యత్తు బాగుండాలని ఓట్లు వేశారు. గత పాలకుల విధానాలతో అప్పటికే రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది. మీరు 21 మంది ఎంపీలను ఇవ్వడంతో ఢిల్లీలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. కేంద్రం కూడా సహకరిస్తోంది. మీరు చూపిన చొరవే రాష్ట్రాన్ని నిలబెడుతోంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రభుత్వ ఆస్తులు, పరువును కాపాడుతున్నాం**

'విచ్చలవిడితనంతో రూ.10లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రభుత్వానికి కూడా పరువు, ఆస్తులు ఉంటాయి. వాటిని పోగొట్టుకోకూడదు...అందుకే ప్రభుత్వ ఆస్తులు, పరపతిని కాపాడుకుంటూ వస్తున్నాం. 7 ప్రధాన అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసి వాస్తవాలు మీ కళ్లముందు ఉంచాం. శాఖలపై సమీక్షలు చేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. కేంద్రం నుండి వచ్చిన నిధులు దారి మళ్లించారు. పంచాయతీలకు రూ.990 కోట్లు ఇవ్వలేదు...వాటిని మేమొచ్చి ఇవ్వడంతో కేంద్రం నుండి రూ.12 వందల కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ వచ్చింది. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం తీసుకొచ్చింది.

ఆ పథకాన్ని కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. చాలా రాష్ట్రాలు రాష్ట్రవాటా నిధులు ఖర్చు పెట్టి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ మన రాష్ట్రంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారు. అందుకే మళ్లీ సమీక్షలు చేసి రూ.500 కోట్లు రాష్ట్రం వాటా విడుదల చేసి పనులు ప్రారంభించాలని నిర్ణయించాం. అన్ని వ్యవస్థలను నాశనం చేశారు...విధ్వంసం చేశారు. శ్రమించి రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం. ఎవరో ఒకరు వచ్చి మేము అది చేస్తా...ఇది చేస్తా అంటే నమ్మి ఓట్లు వేస్తున్నారు. దీంతో కుదుటపడుతున్న రాష్ట్రాన్ని మళ్లీ కిందకు లాగుతున్నారు. స్థిర ప్రభుత్వం ఉంటే అభివృద్ధిని వేగంగా చేసుకోవచ్చు.' అని సీఎం వివరించారు.

**అందుబాటులో ఉంటే ఉచితంగా ఇసుక తెచ్చుకోండి**

'మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం...కూటమి ప్రభుత్వం రాకుండా ఉంటే మీ భూమి మీకు దక్కకుండా పోయేది. రాజముద్రతో మళ్లీ మీకు పాసుపుస్తకాలు అందిస్తాం. గత పాలకులు ఏం చేసినా చెల్లుతుంది అని వ్యవహరించారు. 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం... దుర్మార్గులు వాటిని కూడా గతంలో మూసేశారు. ఇక్కడే గుండ్లకమ్మ ఉంది...మీకు అవసరమైతే మీ ట్రాక్టర్ తీసుకెళ్లండి, ఎడ్లబండిని తీసుకెళ్లైనా ఇసుక తెచ్చుకోండి. మీకు అందుబాటులో ఉన్న చోటనుండి స్వేచ్ఛగా ఇసుక తీసుకెళ్లండి. మీకు ఎక్కడ కావాలంటే అక్కడి నుండి ఇసుక తీసుకెళ్లండి. కానీ అతిగా తవ్వకుండా భూగర్భ జలాలకు ఇబ్బంది లేకుండా తవ్వకాలు చేయాలని సూచిస్తున్నా. ఇసుక దొరకని ప్రాంతాల వారు 24 గంటల పాటు బుక్ చేసుకునే సదుపాయం కల్పించాం. నాసిరకం మద్యంతో గత ఐదేళ్లు విచ్చలవిడిగా దోచేశారు. రూ.90 ఉండాల్సిన క్వార్టర్ ధరను రూ.149లకు అమ్మి దోచుకున్నారు. కేంద్రం కూడా మంచి కార్యక్రమాలు చేస్తోంది...వాటిని కూడా వినియోగించుకుందాం. పోలవరానికి రూ.12,500 కోట్లు, అమరావతికి రూ.15 వేల కోట్లు, 3 పారిశ్రామిక కారిడార్లకు రూ.5 వేల కోట్లు కేంద్రం ఇచ్చింది. 70 ఏళ్ల పైబడిన వారికి రూ.6 లక్షల దాకా ఆరోగ్య బీమా ఇచ్చింది.' అని సీఎం వివరించారు.

**ప్రజలు బుద్ధి చెప్పడంతో ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే ఏమీ చేయలేదని మాటలు**

ప్రజలు బుద్ధి చెప్పడంతో ఓడిపోయి ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే అది చేయలేదు...ఇది చేయలేదు అని మాట్లాడుతున్నారు. వారు 6 నెలలదాకా ఒక్కపనైనా చేశారా.? ప్రతి మతస్తుడికి ఆ మతంపై విశ్వాసం ఉంటుంది. తిరుమల పవిత్రను గత పాలకులు దెబ్బతీశారు. లడ్డులో కల్తీ నెయ్యి వాడారు. రూ.320లకే నెయ్యి వస్తుందని కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారు. ఇప్పుడు మేం తప్పు చేయలేదు.... టెండర్లు పిలిచామని బుకాయిస్తున్నారు. కనీసం రూ.500 లకు వచ్చే నెయ్యి రూ.320 లకే ఇస్తున్నారంటే ఆలోచించాలి కదా.? ఈ విధంగా ప్రవర్తిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినవా? వైసీపీ ప్రభుత్వంలో ప్రసాదం, దర్శనాలు, అన్నప్రసాదం ఏమీ బాగోలేవు.

నేను సీఎం అవ్వగానే టీటీడీలో కొత్త ఈఓను నియమించి ప్రక్షాళన చేపట్టాం. లడ్డులో నాణ్యత పెంచాం. కల్తీ నెయ్యి తెచ్చి తిరుమల పవిత్రను దెబ్బతీసిన వారిని వదిలిపెట్టాలా.? నంగనాచిగా మాట్లాడే ప్రజలు నమ్ముతారా.? ఇదే జిల్లాకు చెందిన వ్యక్తి టీటీడీ ఛైర్మన్ గా చేశాడు...అతని పేరు చెప్పడం కూడా ఇష్టం లేదు...చేసిన తప్పులన్నీ చేసి ఇప్పుడు ఏదేదో మాట్లాడుతున్నారు.' అని మండిపడ్డారు.

**బోట్లు వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు**

"మూడు బోట్లను కృష్ణానదిలో వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్ ను ఢీ కొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయినే చంపి గుండె పోటు అని ప్రచారం చేశారు...తర్వాత నారాసుర రక్త చరిత్ర అని నాపై రాశారు. నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు. ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు...చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. తప్పు చేసిన ఎవర్నీ వదలను. 24 గంటలూ నాకు ప్రజలే గుర్తుంటారు. ఏ2 మాట్లాడుతున్నాడు....నాకు అడ్మినిస్ట్రేషన్ గురించి తెలీదంట. నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు. ప్రతి ఇంటికీ విద్యుత్, నీటి కనెక్షన్ ఇస్తాం. దీపావళి రోజున ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తాం.' అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

# నెయ్యి నాణ్యతలో రాజీ లేదు



**- స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి లడ్డూ ప్రసాదాల తయారీ**
**- టీటీడీ ఈవో జె.శ్యామలరావు**

**తిరుమల-సూర్య వాస్తవం**
స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగించి శ్రీవేంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్నట్లు టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతోపాటు, ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల దైవత్వాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో ఈవో మాట్లాడుతూ, లడ్డూ ప్రసాదంలో నాణ్యత, రుచి ఉండేలా చూడాలని, పవిత్రతను పునరుద్ధరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశించినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున, స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నూతనంగా టీటీడీ పరిపాలన బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి లడ్డూల నాణ్యత మరియు రుచిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం ప్రారంభించామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లడ్డూల నాణ్యత తక్కువగా ఉందని భక్తుల నుండి అభిప్రాయాన్ని స్వీకరించిన తరువాత పోటు కార్మికులతో (లడ్డూ తయారీదారులు) మాట్లాడిన తరువాత, మొదటిసారిగా నెయ్యి శాంపుల్స్ ను పరీక్ష కోసం బయటి ల్యాబ్‌కు టీటీడీ పంపిందన్నారు. టీటీడీకి ఐదు మంది నెయ్యి సరఫరాదారులు ఉన్నారన్నారు. వారి ధరలు రూ. 320 నుండి రూ. 411 మధ్య ఉన్నాయని, వారి పేర్లు ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, కృపరామ్ డైరీ, వైష్ణవి, శ్రీ పరాగ్ మిల్క్ మరియు ఏఆర్ డెయిరీ. ప్రాథమికంగా ఈ రేట్లతో స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేయడానికి ముందుకు వచ్చాయన్నారు. నాణ్యమైన నెయ్యిని సరఫరా చేయాలని సరఫరాదారులందరినీ కోరినట్లు చెప్పారు. కల్తీ నెయ్యిని పరీక్షించడానికి నమూనాలను బయటి ల్యాబ్‌లకు పంపబడుతుందని, కల్తీ అని తేలితే బ్లాక్‌లిస్ట్ చేయనున్నట్లు వారిని హెచ్చరించినట్లు తెలిపారు. హెచ్చరించిన తర్వాత కూడా, ఏఆర్ ఫుడ్స్ పంపిన 4 నెయ్యి ట్యాంకర్లు నాణ్యత లేనివిగా ప్రాథమికంగా గుర్తించామన్నారు. ప్రఖ్యాత ఎన్ డిడిబి సిఏఎల్ ఎఫ్ ఆనంద్‌కు పంపిన నమూనాపై ఏస్-విలువ విశ్లేషణ నిర్వహించబడిందన్నారు. ఇందులో నెయ్యి నాణ్యత ప్రమాణాలు నిర్దేశించిన పరిమాణంలో లేదని నిర్ధారణ అయిందని తెలిపారు. ఇందులో సోయా బీన్, పొద్దుతిరుగుడు వంటివి గుర్తించినట్లు చెప్పారు. స్వచ్ఛమైన పాల కొవ్వుకు ఆమోదయోగ్యమైన ఏస్-విలువ 98.05 మరియు 104.32 మధ్య ఉంటుంది, అయితే పరీక్షించిన నమూనా 23.22 మరియు 116 నుండి గణనీయ వ్యత్యాసాలను చూపిందన్నారు. ఈ నమూనాలు వెజిటబుల్ ఆయిల్ కల్తీని కూడా సూచించాయన్నారు. టీటీడీకి ల్యాబ్ లో అత్యాధునిక సాంకేతిక పరికరాలు లేకపోవడమే నాణ్యత లోపానికి కారణమన్నారు. సరఫరాదారులు ఈ లోపాలను ఆధారంగా చేసుకొని కల్తీ నెయ్యి సరఫరా చేశారన్నారు. ఇటువంటి కల్తీ నెయ్యి సరఫరాలను గుర్తించి అరికట్టడానికి నుడబ్ రూ. 75 లక్షల నెయ్యి కల్తీ పరీక్ష పరికరాలను విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిందన్నారు. నూతన ల్యాబ్ ను వచ్చే డిసెంబర్ లేదా జనవరి నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది" అని ఆయన వివరించారు.

**తాత్కాలికంగా గో ఆధారిత ముడి సరుకుల రద్దు**

భక్తుల అభిప్రాయాల మేరకు తిరుమల ఆలయంలో శ్రీవారి నైవేద్య అన్నప్రసాదాలలో వినియోగించే గో ఆధారిత ముడి సరుకులైన నెయ్యి, బెల్లం, బియ్యాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు టిటిడిఈఓ తెలిపారు. ఒక నిపుణుల కమిటీని త్వరలో ఏర్పాటు చేసి వారు అందించే నివేదిక మేరకు ఈ ముడి సరుకులను శ్రీవారి నైవేద్య ప్రసాదంలో వినియోగించాలా లేదా పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి కూడా పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


## సంపాదకీయం

# తిరుమల లడ్డూకు రాజకీయ రంగు

రాజకీయ నేతలు ఏ అంశాన్ని తేలిగ్గా వదలరు. అందులోనూ ఓటర్ల మనోభావాలపై ప్రభావం చూపే ప్రతి అంశాన్ని చూపుతుంది. ప్రధానంగా తిరుమలకు ప్రతి రోజూ వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. హిందువులతో పాటు అనేకమంది తిరుమల వెంకటేశ్వరుడిని తమ ఇంటి దేవుడిగా భావిస్తారు. అందుకే రాజకీయాలకు తిరుమల వేదికగా మారింది. రాజకీయ రగడకు చిరునామాగా మారుతుంది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలతో తిరుమల వివాదం మళ్లీ వెలుగులోకి వచ్చింది. తిరుమలలో గత వైసీపీ ప్రభుత్వంలో తయారు చేసిన లడ్డూలో జంతువుల నూనెను కలపారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి.తిరుమల లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యి విషయానికొస్తే సాధారణంగా టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలలకొకసారి టెండర్లు పిలిచి ఇ-ప్రోక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. ఇన్ని అంచెలు దాటి కల్తీ నెయ్యి, అది కూడా జంతువుల కొవ్వు నుంచి తీసింది వాడటం అనే టాపిక్ భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది.ఆవు నెయ్యా ? జంతువుల కొవ్వా ? ఏది నిజం ? ప్రతీ రోజు 300-500 లీటర్ల నెయ్యి వినియోగం.. నెయ్యిని కొనుగోలు చేసే మార్కెటింగ్ విభాగం.. ప్రతీ 6 నెలలకోసారి టెండర్లు.. ల్యాబ్‌లో నెయ్యి నాణ్యతపై పరీక్షలు.. 2021 మార్చి వరకు నందిని బ్రాండ్ (కర్నాటక) నెయ్యి సరఫరా ..తక్కువ ధరకి సప్లయ్ చేయలేమంటూ తప్పుకున్న నందిని.. తమిళనాడు, ఢిల్లీకి చెందిన కంపెనీలు నెయ్యి సరఫరా 2021 మార్చి వరకు టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా అయ్యేది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో ఒ-3 గా నిలిచింది. అయినా కూడా ఎల్-1, ఎల్-2 అనుమతితో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ తిరుమలకు అవసరైన నెయ్యిలో కేవలం 20 శాతం సప్లై చేసింది. ఆ తర్వాత నుంచి మాత్రం టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. యూపీకి చెందిన ప్రీమియర్ ఎల్-1 గా, ఎల్-2గా ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసేందుకు అర్హత పొందగా కేజీ నెయ్యి రూ. 424 లు ప్రకారం టీటీడీకి సప్లై చేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఈ ధరకు తమకు గిట్టుబాటు కాదంటూ కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. టీటీడీకి నాణ్యమైన నెయ్యిని తక్కువ ధరకు సరఫరా చేయలేమని ఫెడరేషన్ తేల్చి చెప్పింది. దీంతో తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి. అటు వైసీపీ హయాంలో తిరుపతి లడ్డూ కోసం ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నిర్ధారించింది. జులై 8, 2024న లడ్డూను టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపించగా.. ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ జులై 17న నివేదిక ఇచ్చింది. అందులో అడ్డూలో వినియోగించిన పదార్థాలను వెల్లడించారు. ఆ ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం లడ్డూలో.. సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, జంతు కొవ్వు, పామాయిల్, పంది కొవ్వు కూడా ఇందులో వాడినట్లు నివేదిక ఇచ్చింది. కాగా ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ కేంద్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందింది. ఈ మేరకు ల్యాబ్ రిపోర్ట్‌ను టీడీపీ సీనియర్ నేత ఆనం వెంకటరమణారెడ్డి మీడియాకు అందజేశారు. తిరుమల వెంకన్న స్వామి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై కచ్చితంగా సీరియస్ ఎంక్వయిరీ చేస్తామని ఆయన తెలిపారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించేలా కుంభకోణానికి పాల్పడిన వారు సర్వ నాశనమైపోతారని మండిపడ్డారు. క్వాలిటీ నెయ్యి కేజీ కొనాలంటే రూ. 1000 పైగా ఖర్చవుతుందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ. 320కి నెయ్యి టెండర్లు పిలిచిందన్నారు. నలుగురికి నెయ్యి టెండర్ కాంట్రాక్టు ఇచ్చారని, క్వాలిటీ నెయ్యి రూ. 320కి ఇచ్చేవారు ఎవరైనా ఉన్నారా అని ఆనం వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు.చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కనుక వెంటనే దానిపై విచారణ జరిపించి.. నిజా నిజాలు తేల్చి తప్పు చేసిన వారికి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు భక్తులు.అయితే దీనిపై వైసీపీ నేత, మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఖండించారు. అలాంటి ఘటనలు జరిగి ఉంటే తాము కుటుంబ సభ్యుల మొత్తం ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, చంద్రబాబు సిద్ధంగా ఉన్నారా? అంటూ ప్రశ్నించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చంద్రబాబు తిరుమల లడ్డూపై విషప్రచారానికి దిగారంటూ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. తమ హయాంలో ఏం జరిగిందన్న దానిపై అవసరమైతే విచారణ జరిపించుకోవచ్చని, ప్రభుత్వం అధికారంలో ఉంది మీరే కదా? అంటూ ప్రశ్నించారు. తమ కుటుంబం హిందూ మతవిశ్వాసాలతో పాటు భక్తి శ్రద్ధలకు నిలయమని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. దీనికి టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తిరుమలను ఐదేళ్ల పాటు భ్రష్టుపట్టించింది మీరు కాదా? చంద్రబాబు అన్న దానిలో నిజముందంటూ ఆయన వ్యాఖ్యానించారు. నిజానికి తిరుమల లడ్డూ తయారీలో జంతువుల నూనెను వాడుతుంటే దాని తయారుదారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్న తలెత్తుతుంది. తిరుమలలో లడ్డూలను తయారు చేసేది తిరుమలలోనే. అందుకు కూడా అత్యాధునికమైన వంట శాలను కూడా ఏర్పాటు చేశారు. నేతిని కాకుండా జంతువుల నూనెను అందులో వేస్తే తయారీదారులు ఎందుకు ఊరుకుంటారన్న ప్రశ్న వైసీపీ నేతల నుంచి వస్తుంది. మరోవైపు హిందూ మనోభావాలు దెబ్బతీసేవిధంగా, తిరుమల ప్రతిష్టను దిగజార్చేలా వైసీపీ, టీడీపీ ప్రయత్నిస్తున్నాయంటూ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని చంద్రబాబుకు షర్మిల సవాల్ విసిరారు. ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రయత్నించవద్దంటూ రెండు పార్టీలకూ షర్మిల హితవు పలికారు. తిరుమల లడ్డూపై చంద్రబాబు చేసిన ఆరోపణలపై నిజానిజాలను నిగ్గు తేల్చాలని షర్మిల డిమాండ్ చేశారు.

# రుషికొండ రహస్యాలు..!

**విశాఖపట్టణం-సూర్య వాస్తవం**



ఏపీలో ఎన్నికలు పేదోడికి, పెత్తందార్లకు మధ్య యుద్ధమని.. ప్రచారం సమయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ పదేపదే పేర్కొన్నారు. అలాంటాయన తిరిగి అధికారంలోకి వస్తానన్న ధీమాతో విశాఖ రుషికొండపై నివాసానికి నిర్మింపచేసుకున్న ప్యాలెస్ అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. కూటమి ప్రభుత్వానికి ఇప్పుడది వైట్ ఎలిఫెంట్‌లా మారింది. దాని నిర్మాణానికి రుషికొండపై కూలగొట్టిన కాటేజీలు.. అప్పట్లో అసలు ఏం జరిగిందన్న దానిపై ప్రభుత్వం విచారణ జరిపిస్తుంది. అయితే ఆ ఎంక్వయిరీ టీమ్‌లో ఉన్న అధికారులు ఇంకా వైసీపీ విధేయత ప్రదర్శిస్తుండటంతో.. నిజాలు మరుగున పడిపోతున్నాయన్న అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. విశాఖపట్నంలో గత వైసీపీ ప్రభుత్వం నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేసుకోవాలో? ఎలా వినియోగించుకోవాలో? కూటమి సర్కారుకు అంతుపట్టడం లేదు సుమారు 560కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత విలాస వంతంగా నిర్మించిన ఈ ప్యాలెస్ ఏపీ వాసులనే కాదు దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని షాక్ కి గురిచేసింది. వైట్ హౌస్‌ను మరిపించేలా కట్టించిన ఆ ప్యాలెస్ ప్రపంచ సంపన్నులనే ఆశ్చర్యపోయేలా చేస్తోంది.రుషికొండ పర్యాటక కేంద్రంగా విశాఖకు తలమానికంగా నిలుస్తుంది. వైసీపీ సర్కారు ఏర్పాడే నాటికే రుషికొండపై పర్యాటకుల సౌకర్యార్థం పలు కాటేజీలు ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక జగన్ కన్ను రుషికొండపై పడింది. ప్యాలెస్‌లలో ఉండటానికి మాత్రమే ఇష్టపడే మాజీ ముఖ్యమంత్రి తాడేపల్లిలో నివాసానికి కూడా రాజ భవనమే కట్టించుకున్నారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించిన జగన్.. అక్కడ నుంచి చేసి పాలన సాగించాలని ఫిక్స్ అయ్యారు. మళ్లీ సీఎం అవుతానన్న ధీమాతో రుషికొండపై కాటేజీలను పడగొట్టించి.. సీక్రెట్‌గా ప్యాలెస్ కట్టించేశారు. ప్రతిపక్షాల్ని, ప్రజల్ని, ఎవ్వరినీ కొండ దరిదాపుల్లోకి కూడా రానీయకుండా.. వైసీపీ నాయకులకే కాంట్రాక్టు ఇచ్చి ఏడు భవన సముదాయాలను పూర్తి చేయించారు. అదేదో నిషేధిత ప్రదేశంలా ఎవ్వరినీ రానియ్యకుండా నిర్మాణాలు చేపట్టారు. పచ్చదనంతో కళకళలాడే రుషికొండను బోడి కొండగా మార్చి విలాసవంతమైన భవనాలు నిర్మించారు. మాయాబజార్ సినిమాలోని మయసభను తలపిచేలా పెద్దపెద్ద గదులు, హాల్స్, ఫర్నీచర్‌తో నింపేశారు. అనుమతులు లేకపోయినా.. జగన్ ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గలేదు. సర్వత్రా విమర్శలు రావడంతో పర్యాటక భవనాలని తొలుత ప్రచారం చేసి తర్వాత పరిపాలన భవనాలని ప్లేట్ మార్చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రాజకోట రహస్యం బయట పడింది.ఆ మయసభ వైభోగం బయటపడగానే ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఆశ్చర్యపోయారు. అంతటి పాలనా అనుభవం ఉన్న సీబీఎన్నే .. ఆ ప్యాలెస్‌ను ఎలా వినియోగించుకోవాలో అంతుపట్టడం లేదంటున్నారు. దాన్నేం చేయాలో మీరే చెప్పండని ప్రజల్నే కోరుతున్నారు. ఆ క్రమంలో అప్పట్లో కాటేజీల కూల్చివేత, అక్రమ కట్టడాలపై విచారణలకు ఆదేశించారుగత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అన్ని వ్యవహారాలపై కూటమి నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పుడు వాటిపై విచారణలు మొదలయ్యాయి. అయితే పర్యాటకాభివృద్ధి సంస్థలో కొందరు ఉన్నతాధికారులు గత వైసీపీ ప్రభుత్వంపై ఇంకా కృతజ్ఞత చాటుకుంటూనే ఉన్నారంట. అప్పట్లో జరిగిన ఘోర తప్పిదాలు బయటకు రాకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారంటున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన వివిధ అక్రమాలపై అదే ప్రభుత్వంలో కీలక స్థానాల్లో పని చేసిన అధికారులకే వారు విచారణ బాధ్యత అప్పగించడమే అందుకు నిదర్శనమంటున్నారు.విశాఖలో పలు పర్యాటక ప్రాజెక్టులను గత ప్రభుత్వం కొందరు ప్రైవేటు వ్యక్తులకు అడ్డగోలుగా కట్టబెట్టిందన్నది ప్రధాన ఆరోపణ.. అంతేకాక రుషికొండపై కాటేజీలు కూల్చేసినపుడు అందులోని రూ.కోట్ల విలువైన మంచాలు, సోఫాలు, ఏసీలు, డైనింగ్ టేబుళ్లు వంటివి అప్పటి అధికారులు కొందరు మాయం చేశారన్న ఆరోపణలున్నాయి. వాటిపై స్ట్రిక్ట్ ఆఫీసర్స్‌తో విచారణ చేయించాల్సిన రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఉన్నతాధికారులు ఈ వ్యవహారాలను నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో పర్యాటకశాఖ మంత్రిగా పనిచేసిన రోజా వద్ద ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా పని చేసిన రాజారాం మనోహర్‌కు రుషికొండ కాటేజీల ఫర్నీచర్‌పై విచారణ బాధ్యతలు అప్పగించడం ఆ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. రాష్ట్ర ఆడిట్‌శాఖలో డిప్యూటీ డైరక్టర్‌గా ఉన్న మనోహర్ఎన్నికలకు ముందువరకూ మంత్రి రోజా వద్ద ఓఎస్‌డీగా విధులు నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి కొద్ది రోజుల ముందు డిప్యుటేషన్‌పై రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థకు వచ్చారు.

అక్కడ కూడా అప్పట్లో కీలకమైన విజిలెన్స్, మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్‌గా ఆయన్ని నియమించారు.విశాఖలో ప్రాజెక్టులు, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన పనులకు సంబంధించి మాజీ మంత్రి రోజా దగ్గర ఓఎస్డీగా పనిచేసిన ఆ అధికారితో విచారణ జరిపించాలని ఇటీవల ఉన్నతాధికారులు నిర్ణయించారు. దాంతో విశాఖలో ఏం జరిగిందన్న వాస్తవాలు వెలుగులోకి తేవాలన్న ఉద్దేశం ఉన్నతాధికారుల్లో ఉన్నట్లు కనిపించడం లేదంటున్నారు. విజిలెన్స్ విభాగంలోని మరికొందరు అధికారులు, ఉద్యోగులతో కలిసి ఆ రోజా మాజీ ఓఎస్డీ తాజాగా విశాఖకు వెళ్లి తూతూమంత్రంగా విచారణ జరిపారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోజా టూరిజం మినిస్టర్‌గా ఉన్నప్పుడే రుషికొండ ప్యాలెస్ నిర్మాణం జరిగింది. మాజీ అయ్యాక రోజాపై కూడా వందల కోట్ల రూపాయల ఆవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆమెపై కూడా రేపో మాపో విచారణ కమిషన్ వేసే అవకాశముందంటున్నారు. అలాంటి రోజా దగ్గర పనిచేసిన అధికారిని ఇప్పుడు విచారణకు నియమించడంతో హైలెవల్ బ్యూరోక్రాట్లపై లేనిపోని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విజిలెన్స్, ఈడీ, సీఐడీ వంటి సంస్థలతో విచారణ చేయిస్తే గత ప్రభుత్వంలో జరిగిన బాగోతాలు బయటపడతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి ప్రభుత్వ పెద్దలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.

# 21 నుంచి పురటాసి శనివారాలు

**తిరుమల-సూర్య వాస్తవం**



కలియుగ వైకుంఠంనాథుడు శ్రీ వేంకటేశ్వర స్వామి. ఆయన ఈ భూమి పై ఆవతరించిన మాసం పురటాసి మాసంగా భక్తులు భావిస్తారు. తమిళలు పురాటాసి (పెరటాసి), (తిరుమల శనివారాలు)గా పిలుస్తారు. తమిళలు ఈ మాసం లో స్వామి వారిని దర్శించుకోవడానికి ఇష్టపడుతారు. ఈ నెల మొత్తం చాల భక్తి శ్రద్ధలతో స్వామి వారిని ప్రార్థిస్తారు. మద్యం, మాంసం లేకుండా స్వామి వారిని స్మరిస్తూ దూర ప్రాంతాల నుంచి సైతం కాలినడకన తిరుమలకు వస్తారు భక్తులు. ఈ సాంప్రదాయం తమిళులు ప్రారంభించినా నేటికి స్వామి వారి భక్తులు ఎక్కడ ఉన్న ఈ పురటాసి మాసాన్ని ఆచరిస్తారు.తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు తిరుపతి నుంచి అలిపిరి లేదా శ్రీవారి మెట్టు మార్గంలో నుంచి తిరుమలకు చేరుకుంటామని అందరికి తెలుసు. నడవలేని భక్తులు వాహనాలు, బస్సుల్లో తిరుమలకు వస్తారు. మరీ వందల కిలోమీటర్ల భక్తులు తిరుమలకు పాదయాత్రగా వస్తారని తెలుసా. పురటాసి మాసం లో తమిళనాడు, కర్ణాటక, ఏపీ నుంచి వచ్చే భక్తులు తమ గ్రామాలు నుంచి అందరూ గోవింద మాలధారణ చేస్తారు. పురటాసి మాసం మొత్తం గ్రామాలకు గ్రామాలు తరలి పాదయాత్రగా తిరుమలకు ప్రయాణం అవుతారు. పసుపు రంగు బట్టలు ధరించి గోవింద స్మరణ చేస్తూ తిరుపతికి చేరుకుంటారు. ఇక్కడ తిరుమల మెట్ల పూజ చేసి అనంతరం సప్తగిరులను అధిరోహిస్తారు. తిరుమలకు రాలేని భక్తులు తమ ఇంటి వద్ద స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పిండి దీపాలు వెలిగించి స్వామివారికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించి ప్రార్థిస్తారు. ఇది పురటాసి మాసంలో ప్రతి శనివారం నిర్వహించే కార్యక్రమంగా మారిపోయింది. ఈ మాసం కోసం ఏడాది పాటు భక్తులు వేచి చూస్తారు అంటే ఆశ్చర్యం వేయక మానదు.దేశంలోని శ్రీవారి భక్తులు తిరుమల శనివారాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తమకు ఉన్నదానిలో స్వామి వారిని పూజిస్తారు. తమిళనాడు, కర్నాటక నుంచి వందలాది కిలో మీటర్లు భక్తులు పాదయాత్ర చేసి తిరుమల శ్రీవారి దర్శించుకుంటారు. ఇలాంటి భక్తులకు పూర్వం శ్రీకృష్ణ దేవరాయలు మండపాలను కట్టించారని ప్రతీతి. పాదయాత్రగా వచ్చే భక్తులు విశ్రాంతి తీసుకునే పరిస్థితి ఉండేది. అయితే ఇలాంటి మండపాలు నేటికి కొన్ని అందుబాటులో ఉన్నాయి. తమిళనాడు రాష్ట్రం నుంచి ఏపీలోకి ప్రవేశించే నగరి, చిత్తూరు, సత్యవేడు ఇలాంటి ప్రాంతాల్లో మండపాలు కొన్నింటిని నేటికి పరిరక్షించారు. అయితే మరికొన్ని శిథిలావస్థకు చేరుకుంది. వాటిని పునఃనిర్మాణం చేయాలని భక్తులు కోరుతున్నారు.తిరుమల కు వచ్చే భక్తులకు టీటీడీ అనేక సౌకర్యాలు కల్పిస్తుంది. తిరుపతిలో కొన్ని సౌకర్యాలు ఉన్నా అవి పూర్తి స్థాయిలో లేకపోవడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. మరి పాదయాత్రగా వచ్చే భక్తుల కష్టాలు అయితే వర్ణనాతీతం. పాదయాత్ర కోసం వచ్చే భక్తులకు సరైన వసతి సౌకర్యాలు లేవు. పూర్వం ఉన్న మండపాలు లేవు. నీరు, నీడ లేక అవస్తలు పడుతున్నారు భక్తులు. రోడ్డులో ఉన్న ఆలయాలు, ఫుట్ పాత్ లు, బస్ షెల్టర్ వద్ద విశ్రాంతి తీసుకునే పరిస్థితి నెలకొంది. పాదయాత్రగా వచ్చే భక్తులకు కొందరు స్వచ్ఛందంగా సేవ చేస్తున్న టీటీడీ చొరవ తీసుకుని ఇలాంటి భక్తులకు సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.పురటాసి మాసం ఈనెల 17 వ తేదీ ప్రారంభమైంది. ఈనెల 21న మొదటి శనివారం, ఈనెల 28న రెండో శనివారం, అక్టోబర్ 5న మూడో శనివారం, అక్టోబర్ 12న నాలుగో శనివారం నిర్వహిస్తారు. అక్టోబర్ 15వ తేదీతో పురటాసి మాసం ముగుస్తుంది. ఈ మాసంలోనే తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. అక్టోబర్ 4 నుంచి 12 వ తేదీ వరకు ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తుంది.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు
# నాయకత్వ లక్షణానికి స్ఫూర్తిదాయకం





**నార్పల - సూర్య వాస్తవం:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు నాయకత్వ లక్షణాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని మండల విద్యాధికారులు తెలిపారు. మండల స్థాయి స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు శుక్ర వారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నార్పల క్రీడా మైదానం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు కృష్ణయ్య ,నారపరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,నాయకత్వ లక్షణాలను, సమయస్ఫూర్తిని నేర్పుతాయన్నారు. క్రీడాకారులు మంచి ప్రతిభ కనపరచిన రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనాలన్నారు. ఈ క్రీడలను ప్రధానోపాధ్యాయులు రవికుమార్ జెండా ఊపి ప్రారంభించారు.

క్రీడా పోటీలలో పోటీల్లో అండర్ 17 బాలుర విభాగాల్లో 1)వాలీబాల్ విజేత నార్పల బాలుర ఉన్నత పాఠశాల
2) కో-కో విజేత బి.పప్పూరు గురుకుల పాఠశాల
3)కబడ్డీ విజేత బి.పప్పూరు గురుకుల పాఠశాల
4)షటిల్ విజేత ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నార్పల
5)యోగ విజేత బి.పప్పూరు గురుకుల పాఠశాల
6)చెస్ విజేత బి.పప్పూరు గురుకుల పాఠశాల


అండర్17 బాలికల విభాగంలో
1)వాలీబాల్ విజేత ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నార్పల
2)యోగ విజేత కే.జి.బి.వి నార్పల
3)షటిల్ విజేత ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నార్పల
4)చెస్ విజేత కె.జి.బి.వి నార్పల నిలిచారు.

**అండర్ 14 బాలుర విభాగం**
1) వాలీబాల్, షటిల్ విజేత బాలుర ఉన్నత పాఠశాల నార్పల,
2)కబడ్డీ, కో-కో విజేత బి.పప్పూరు గురుకుల పాఠశాల

అండర్ 14 బాలికల విభాగంలో
1)షటిల్ విజేత అనంత లక్ష్మి పాఠశాల నార్పల
2)కో-కో బండ్లపల్లి పాఠశాల విజేత గా నిలిచారని మండల సమన్వయకర్త ఆంజనేయులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విజయవాడ వరద బాధితులకు టమోటా మండి యాజమానుల విరాళం

### - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటికి చెక్ అందజేత



**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం :** విజయవాడ వరద బాధితుల కోసం... విరాళాలు ఇచ్చేవారు మరికొంతమంది ముందుకు వస్తున్నారు. తాజాగా అనంతపురంకు చెందిన ఏఎన్ఆర్ టమోటా మండి గురు, సెవెన్ హిల్స్ టమోటా మండి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకుడు మణికంఠ బాబు ఐదు లక్షల రూపాయలు ప్రకటించారు. వీరంతా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కలిసి చెక్ అందజేశారు. టమోటా మండి యజమానులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా టమోటా మండి ఓనర్లు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కష్టాలు చూసి తాము ఈ సాయం చేసినట్లు తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరానికి చెందిన వ్యాపారులు ఇతర వర్గాల వారు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని దగ్గుపాటి పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం తరఫున బాధితులకు సాయం ప్రకటించామని.. దాతలు మరింత మంది ముందుకు వస్తే ఇంకా సాయం అంది అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:**
జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం నాల్గవ పట్టణ, రెండవ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రాంనగర్ లోని బి.సి.వెల్ఫేర్ బాలికల హాస్టల్ టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని బాలుర హాస్టల్‌లో సి.ఐలు కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో పలు అంశాలపై చైతన్యం కలిగించారు. పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు-అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సి.ఐ లు తెలియజేశారు.



## ఇచ్చిన హామీలను నెరవేర్చే
# కార్యసాధకుడు సీఎం చంద్రబాబు నాయుడు

### - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**నార్పల- సూర్య వాస్తవం:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యసాధకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ తెలిపారు. శింగనమల నియోజకవర్గం, పుట్లూరు మండలం, చాలవేముల గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పర్యటించారు. ప్రజలను కలుసుకొని ప్రభుత్వం 100రోజులలో నేర వేరిచిన కరపత్రాలను వారికి అందజేసి ప్రభుత్వం పట్ల భరోసా కల్పిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి100 రోజుల్లో ఇచ్చిన హామీలల్లో ముఖ్యమైన 5 హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని తెలిపారు. ఇచ్చిన మాట



ప్రకారంగా ప్రతినెలా 1వ తారీఖున ఇంటి వద్దకే పెన్షన్ అందించి ఇంటి పెద్ద కొడుకుగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారన్నారు. రానున్న రోజుల్లో చెప్పిన ప్రతి హామీను నెరవేరుస్తామని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలియజేశారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మీడియా ముందుకువచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి కనీసం ప్రజలలో ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేసుకున్నాడని ధ్వజమెత్తారు. గత వైసిపి ప్రభుత్వం కేవలం ఆర్భాటాలు చేయడం తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదనిఎద్దేవా చేశారు. జగన్ పాలనలో నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు తమ ఎమ్మెల్యే ఎవరు అని కూడా తెలియని పరిస్థితి నెలకొందనితెలిపారు. ఈ కూటమి ప్రభుత్వంలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతినెల ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకి విశేష స్పందన

- 300 మందికిపైగా నిరుద్యోగులు..
7 కంపెనీల ప్రతినిధులు హాజరు
- జాబ్ మేళాలు మరిన్ని జరగాలి
- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణంలో నిర్వహించిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించింది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల, అనంతపురం సహకారంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా అనంతపురం నియోజకవర్గంలో జాబ్ మేళా స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణంలో నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ మేళాకి 7 కంపెనీల ప్రతినిధులు హాజరుకాగా, సుమారు 340 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు మరిన్ని జరగాలన్నారు. జిల్లాలోని యువత ఇటువంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు. ఎక్కడ అవకాశాలు ఉన్నా నిరుద్యోగులు వినియోగించుకోవాలని, ప్రతీ ప్రభుత్వ శాఖలు ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు సహకరించాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో జాయింట్ కలెక్టర్ మొక్కలు నాటడం జరిగింది. ఈ జాబ్ మేళ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈవో




కరుణ కుమారి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఏపిఎస్ఎస్డిసి జిల్లా నైపుణ్య అధికారి ఎల్.ఆనంద్ రాజ్ కుమార్, సీడాఫ్ జేడీఎం సూర్య నారాయణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# మృతుడు రవి తండ్రికి ఆర్థిక సాయం

### - బూజు గరిడి యూత్

**పామిడి - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పామిడి పట్టణం జాతీయ ప్రధాన రహదారి 44 వ రోడ్డు ప్రక్కన ఉన్న వెంగమ నాయుడు కాలనీకి చెందిన రవి అనే యువకుడు 25 తాను భవన నిర్మాణ కార్మికుడు, అతను కూలి పనిచేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. విద్యుత్ ఘాతంతో మరణించాడు గత వారం .జెడ్పి. పి. హైస్కూల్‌లో పనిచేస్తుండగా విద్యుత్ షాక్ తో గురై మృతి చెందాడు. మృతుడు తండ్రికి, బూజు గరిడి యూత్ ఆర్థిక సహాయంగా బేల్దారి నాగరాజు, తన వంతు సహాయంగా రూ.30 వేలు, బూజు గరిడి యూత్ ఫ్రెండ్ సర్కిల్ అందరూ కలిసి వారి వంతు సాయంగా రూ.43, 300లు రవి తండ్రి వీరన్నకు మొత్తం రూ.73, 300లు అందించారు.

## నేటి నుండి 26 వరకు
# 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

**నార్పల - సూర్య వాస్తవం:** ఈనెల 20 నుంచి 26 వరకు ఇది మంచి ప్రభుత్వము అనే కార్యక్రమాన్ని మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గురువారం నుంచి మండలంలోని ప్రతి ఒక్క గ్రామపంచాయతీలో "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వచ్చిన కరపత్రము, స్టిక్కర్ వారికి అందజేసి ఇంతవరకు ప్రభుత్వం సాధించిన ప్రగతి, విజయాల గురించి ప్రజలకు తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 26 తో ముగుస్తుం దన్నారు. అందువల్ల ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది పగడ్బందీగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీఓ సూచించారు.



## 20 నుంచి 26 వరకు
# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పర్యటన



**నార్పల- సూర్య వాస్తవం:** ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు జరిగే "ఇది మన ప్రభుత్వం" కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పర్యటన వివరాలను కార్యాలయ సిబ్బంది వెల్లడి చేశారు. శుక్రవారం పుట్లూరు మండలం చాల వేముల గ్రామంలో ఇది మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పర్యటించి ప్రభుత్వం చేసినటువంటి వందరోజుల కార్యక్రమంలో అభివృద్ధి పనులను తెలియజేశారు. ఇందులో భాగంగా 21న బుక్కరాయసముద్రం మండలం సంజీపురం గ్రామంలో పాల్గొంటారు. ఈనెల 22న నార్పల మండలం చామలూరు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటిస్తారు. 23న మండల కేంద్రమైన గార్లదిన్నెలో పాల్గొంటారు. 24న శింగనమల మండలం లోలూరు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటిస్తారు. 25న యల్లనూరు మండలం నీర్జంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి ప్రభుత్వం 100 రోజుల కార్యక్రమం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారు. 26న సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి పర్యటించి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడి చేయనున్నట్లు వారు తెలిపారు.

# హిందూపురంలో ఇది మంచి ప్రభుత్వం

**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** హిందూపురం మున్సిపాలిటీ 9వ వార్డులో కౌన్సిలర్ దుర్గ మంజు ల ఆధ్వర్యం**హిందూపురం** కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఐయ్యి 100 రోజుల పూర్తి కావడంతో వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో కౌన్సిలర్ దుర్గ మంజుల మాట్లాడుతూ 100 రోజులలో ప్రజలు మెచ్చిన కొన్ని కార్యక్రమలు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు మెగా డిఎస్సీతో యువతకు అండగా నిలపడుతూ 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టారు పేదల కోసం రాష్టములో 5 రూపాయలకే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు 175 పున్నప్రారంభం చేయడము పింఛను ఒకేసారి 1000 రూపాయలు పెంచి 4000 రూపాయిలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వం దే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు అని ప్రజలకి గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ప్రసాద్ బీసీ సెల్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్ మాజీ కౌన్సిలర్ లింగప్ప సునీల్ కుమార్ దుర్గ నాని శివ గోవిందా మంజునాథ్ వెంకటేష్ అబ్దుల్ అలీం మహిళా నాయకులు లక్ష్మి అరుణమ్మ పద్మ సచివాలయం అడ్మిన్ విశ్వనాథ్ సెకరేట్రిలు పరిమళ చందు చంద్రకళ త్రివేణి పాల్గొన్నారు అదేవిధంగా మేళపురం 34వ వార్డ్‌లో వార్డు ఇంచార్జి మొహమ్మద్ అమీన్, ఐటీడీపి అసెంబ్లీ అధ్యక్షులు ఏస్ నజీర్ అహమద్, వార్డు ప్రెసిడెంట్, బూత్ ఇంచార్జీ నూర్ బాషా, టీ ఎన్ ఏస్ ఎఫ్ మహబూబ్ బాషా,ఖాజీ మక్బూల్ అమీర్జాన్ స్కూల్ ఛైర్మెన్ అజమత్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగిసిన జిల్లా స్థాయి కుస్తీ పోటీలు



**పామిడి- సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా పామిడి మండలంలో శుక్రవారం 20 వ తేదీ న పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల అంబేద్కర్ భవన్‌లో స్కూల్ గేమ్స్ అండర్-19,విభాగంలో జిల్లా స్థాయి కుస్తీ పోటీలు బాల, బాలికలకు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు వివిధ మండలాల నుంచి పాల్గొనడం జరిగింది. అండర్-19 బాలికల ఫ్రీ స్టైల్ విభాగంలో1 .వై మాలిని కేఎస్ఆర్ జూనియర్ కాలేజ్. 2 మైత్రి ఏపీ మోడల్ స్కూల్ పామిడి. 3 జి .మౌనిక ఏపీ మోడల్ స్కూల్ పామిడి . 4 కే శ్రావణి ఏపీ మోడల్ స్కూల్ 5 బి .శృతి టి సి జి హెచ్ ఎస్ పామిడి. 6 హెచ్. చంద్రకళ టి సి జి హెచ్ ఎస్ పామిడి.7 ఎస్. స్పందన కె ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ అనంతపురం. బి మానస టి సి జి హెచ్ ఎస్ వీరు పాల్గొనడం జరిగింది .

**అండర్-19 కుస్తీ బాలుర ఫ్రీ స్టైల్ విభాగంలో**

1 టి ప్రవీణ్ నారాయణ జూనియర్ కాలేజ్ అనంతపురం.2 ఎస్ .ఎం.డి దావూద్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పామిడి.3 ఎస్ .మల్లికార్జున టి సి గవర్నమెంట్ హై స్కూల్ 4 ఎం .కార్తీక్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పామిడి.5 పి .రోషన్ ఖాన్ టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి.6 ఎం. డి

## మండల వ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**నల్లచెరువు -సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులపాటు ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా సచివాలయ సిబ్బంది పంచాయతీలోని నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మేజర్ పంచాయతీలో స్థానిక ఎంపీడీవో శకుంతల పంచాయతీ కార్యదర్శి వసుంధర ఆధ్వర్యంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటింటికి అతికించారు.అనంతరం 100రోజుల పాలనలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు.సర్కార్ అమలు చేసిన కార్యక్రమాలు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేసిందనే విషయాన్ని ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి -2 ఆనంద్, సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యలపై గ్రీవెన్స్

### - 8 వినతులు అందుకున్న జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** జిల్లా పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎస్పీ గ్రీవెన్స్ నిర్వహించారు జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలోని పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి శుక్రవారంనాడు గ్రీవెన్స్ నిర్వహించారు. బదిలీలు, సస్పెన్షన్ రీఓక్, ఇతర సమస్యలపై సిబ్బంది 08 పిటీషన్లు అందజేశారు. సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని ఎస్పీఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణ మూర్తి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దులీప్‌ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లను తిలకించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** - దులీప్‌ట్రోఫీలో భాగంగా అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఆఖరి రౌండ్‌కు సంబంధించి ఇండియా ఏ, సీ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తిలకించారు. శుక్రవారం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను ముందుగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని గ్రూప్ ఫోటో దిగారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మ్యాచ్ ల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఏసీఏ త్రీమెన్ కమిటీ సభ్యులు మాంఛోఫెర్రర్ జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది. అనంతరం కాసేపు ఏ గ్రౌండ్ లో ఇండియా ఏ, సీ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తిలకించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో వసంత బాబు, ఏపీసీఏ ప్రెసిడెంట్ ప్రకాష్ రెడ్డి, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, రంజీ క్రికెటర్ షాబుద్దీన్, డిఎస్డిఓ షఫీ, తహసిల్దార్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాప్తాడును అభివృద్ధి చేసి చూపిస్తాం : ఎమ్మెల్యే సునీత

### - వైసీపీ పాలనంతా అరాచకమే : ఎమ్మెల్యే



**రాప్తాడు-సూర్య వాస్తవం:**

ఐదేళ్ల పాటు అరాచక పాలన చూసిన ప్రజలు వంద రోజులుగా మంచి పాలన చూస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. అధికారులు, పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్తూ వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను వివరించారు. అలాగే గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను కూడా వెంటనే పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని ముత్తవ కుంట్ల, బాలేపాళ్యం, కనగానపల్లి, తగరకుంట, తూముచర్ల, వేపకుంట, మద్దలచెరువు గ్రామాల్లో రూ.3కోట్ల 60లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు.మండల కేంద్రానికి చెందిన రైతు సురేష్ వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం అనుసంధానం ద్వారా పండ్ల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించే కార్యక్రమంలో పాల్గొన్నారు. మామిడి మొక్కలను అధికారులు,నాయకులతో కలసి నాటారు.అలాగే పలు గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. రాప్తాడు నియోజ కవర్గంలో సిసి రోడ్ల నిర్మాణం కోసమే 26కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.గత టీడీపీ ప్రభుత్వం హయాంలో రూ. 5కోట్ల ఈ.ఏ.పి నిధులతో మంజూరైన రంగంపేట, సి.ఎన్.కోట, తూముచర్ల, తగరకుంట రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం రూ. 20లక్షలతో కల్వర్ట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారని చెప్పారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్ళడానికి హంద్రీ నీవా కాలువపై రహదారి సౌకర్యం కల్పిస్తామని ఈ సంధర్భంగా తూముచర్ల గ్రామస్థులకు ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ ఇచ్చారు. వైసీపీ అరాచకాలతో కష్టకాలంలో ఉన్న సమయంలో నా వెంట ఎంతో మంది నడిచారు వారికి మంచి చేయడమే తన ముందున్న కర్తవ్యం అన్నారు. మరోవైపు ఎన్నికల ముందు మేము ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తున్నామని అన్నారు. పింఛన్ల పెంపు, అన్నా క్యాంటిన్లు,మెగా డిఎస్సీ,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,ఉచిత ఇసుక, ధాన్యం బకాయిలు చెల్లింపులు,విజయవాడ వరదల్ని ఎదుర్కొని బాధితులకు అండగా నిలబడటం,కేంద్రం నుంచి నిధులు సాధించడం, పంచాయతీలకు నిధులు,నీరు చెట్టు బిల్లులు మంజూరు లాంటి ఎన్నో కార్యక్రమాల్ని 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చాము ప్రజా సమస్యల పరిష్కరిస్తూ గ్రామ స్థాయి నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ్తన్నామని తెలియజేశారు.




# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే




**రాప్తాడు-సూర్య వాస్తవం:** విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని స్కూల్ గేమ్స్ మండల కన్వీనర్ ఎన్. కేశవమూర్తి,బి.రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి రాప్తాడు సర్పంచ్ తిరుపాల్ టిడిపి మండల కన్వీనర్ కొండప్ప హాజరయ్యారు. కార్యక్రమానికి పాఠశాల హెడ్మాస్టర్ సాంబశివ అధ్యక్షత వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం జట్లు వారిగా క్రీడాకా రులను పరిచయం చేసుకున్నారు.రాప్తాడు సర్పంచ్ తిరుపాల్ వాలీబాల్ సర్వీస్ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ క్రీడ పోటీలలో రాప్తాడు మండలంలోని వివిధ పాఠశాలల నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడా పోటీలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వాలీబాల్ క్రీడ సెలక్షన్ కమిటీలో పీడీలు సిరాజ్ ముస్తఫా,కబడ్డీ నందు నారాయణరెడ్డి, నరసింహ ఖో ఖో నందు ఆదినారాయణ, నాగరత్న షటిల్ బ్యాడ్మింటన్ నందు ఆదినారాయణ, రవి, పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాప్తాడు నియోజకవర్గస్థాయిలో పాల్గొనడానికి జట్లను ఎంపిక చేశామన్నారు.నేడు ఎల్.ఆర్.జి.స్కూల్ మైదానంలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



# దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న.. బకాయిలు చెల్లించండి : ఎస్టీయు

**నార్పల- సూర్య వాస్తవం:**

ఉద్యోగ ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం నార్పల మండలంలోని వివిధ పాఠశాలలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి రావాల్సిన బకాయిల కోసం ఉద్యోగులు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. న్యాయబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలు సంవత్సరాలు తరబడి పెండింగ్లో పెట్టడం అన్యాయమన్నారు. తాము దాచుకున్న డబ్బు నుంచి పిఎఫ్ లోన్లు, ఏపీ జి ఎల్ ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్స్, ఆర్జిత సెలవుల నగదు చెల్లింపులో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని విమర్శించారు. పిల్లల చదువులకు, ఇంటి నిర్మాణానికి, పిల్లల పెళ్లిళ్లకు దాచుకున్న డబ్బు ఉపయోగపడుతుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశ మిగిలిందన్నారు. సమయానికి అందకపోవడంతో అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందనివారు తెలిపారు. వెంటనే ప్రభుత్వం దీర్ఘకాలిక బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి ప్రకటన ఆలస్యం అవుతున్న నేపథ్యంలో వెంటనే ఉద్యోగ, ఉపాధ్యా యులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. 117 జీవోను రద్దు చేయాలన్నారు. పని సర్దుబాటు అసంబద్ధాలను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మండల నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





# పేదల ఆకలి తీర్చడానికే 'అన్న క్యాంటీన్లు

## - కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి
## - నగరంలో మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభం



**కడప బ్యూరో - సూర్యవాస్తవం:** పేదలకు ఐదు రూపాయలకే పట్టెడు అన్నంపెట్టి ఆకలి తీర్చాలనే సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. కడప నగరంలో జిల్లా పరిషత్ ఆవరణంలో, పాత బస్టాండ్, కడప నగరపాలకసంస్థ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మూడు అన్న క్యాంటీన్లను ఎమ్మెల్యే మాధవి రెడ్డి నగరపాలక కమిషనర్ వై.ఓ. నందన్, టిడిపి జిల్లా అధ్యక్షులు వి శ్రీనివాస రెడ్డి తో కలసి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చాలనే ఆశయంతో చంద్రబాబు నాయుడ ఆగస్టు 15న నూరు అన్న క్యాంటీన్లను ప్రారంభించగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారభించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరో 53 అన్న క్యాంటీన్లను, కడప నగరంలో మరో రెండు మూడు క్యాంటీన్లను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభిస్తే తరువాత వచ్చిన జగన్ రాక్షస ప్రభుత్వం అన్న క్యాంటీన్ లను రద్దుచేసి చంద్రబాబు నాయుడు, ఎన్టీఆర్ పేర్లు కనపడకుండా చేయాలనే కుట్రలో భాగంగా అన్న క్యాంటీన్లను రద్దు చేసిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన హామీలలో తిరిగి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి పేదవారి ఆకలి తీర్చేందుకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని క్యాంటిన్లలో అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఎంతోమంది పేదలకు అనాధలకు అభాగ్యులకు అన్న క్యాంటీన్లు వరం లాంటివి అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ఓ బాలిక అన్న క్యాంటీన్ల నిర్వహణకు 5వేల రూపాయలు విరాళం అందజేయగా, దీనిపై ఎమ్మెల్యే మాధవి రెడ్డి స్పందిస్తూ ప్రతి ఒక్కరూ అన్న క్యాంటీన్ల నిర్వహణకు తమవంతు సహాయంగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, వికాస్ హరికృష్ణ, జిల్లాని భాష రెడ్డయ్య యాదవ్, రవి శేఖర్ రెడ్డి, జనసేన జిల్లా నాయకులు తుంగా రమణయ్య, ఉంగరాల విజయ్, నాగరాజు, తుంగా మధు, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - ఎంపీడీవో శివప్రసాద్



**దువ్వూరు- సూర్య వాస్తవం :** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చే యాలని ఎంపీడీవో శివప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణం ముందు మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట స్వచ్ఛ దువ్వూరు సాధించి అనంతరం స్వచ్ఛాభారత్ లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యే పథకాల గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి ఇంచార్జి పాపినేని రాంబాబు, టిడిపి నాయకులు గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, బందే ఖాన్,శెట్టి నాగరాజు యాదవ్, వెంకటసుబ్బయ్య, ఏపీవో డాక్టర్ వసంత కుమార్, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, టెక్నికల్ అసిస్టెంట్ బాల మునయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 100రోజుల పరిపాలనపై అవగాహన కార్యక్రమాలు

## - ప్రత్యేక అధికారి షేక్ ఇమ్రాన్
## - ఎంపీడీవో శివప్రసాద్
## - మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి




**దువ్వూరు- సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు అయిన సందర్భంగా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి షేక్ ఇమ్రాన్, మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి లో పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకుపల్లి గ్రామ పంచాయతీలో చంద్రబాబు పరిపాలన వంద రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా వందరోజుల పరిపాలన చేసిందని మునుముందు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి నాగేంద్రబాబు, ఉపాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత కుమార్ పంచాయతీ సెక్రెటరీ టిడిపి నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ హబ్‌గా మార్చే విధంగా కృషి

## - ముక్కా రూపానందరెడ్డి

**రైల్వేకోడూరు - సూర్య వాస్తవం:** విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిలు చర్చించారు. ఉద్యానవన రాజధాని కోడూరును అగ్రికల్చర్ హబ్బుగా మార్చాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ను కోరిన నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిను కలిసి నియోజకవర్గంలో ప్రజలు వ్యవసాయం ప్రధాన వృద్ధిగా జీవిస్తున్నారని ఎటువంటి పంట కాలువలో లేకున్నా బోరు బావులతోనే పొలాలలో బంగారు పంటలు పండిస్తున్నారు.వీరికి సరైన తోడ్పాటును అందిస్తే రైతులు అధిక ఆదాయం పొందే వీలుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి ముక్కా రూపానంద రెడ్డి విన్నవించారు. అలాగే అనంత రాజంపేటలో ఉన్న అప్సర జ్యూస్ ఫ్యాక్టరీని పున ప్రారంభించాలని కోరారు. నియోజకవర్గంలో మామిడి పంట విస్తారంగా సాగులో ఉందని ఫ్యాక్టరీని ప్రారంభించడం ద్వారా రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మంత్రికి తెలుపుగావెంటనే స్పందించారు .వీటిపై అతి త్వరలో చర్యలు తీసుకుంటామని పున ప్రారంభించి వ్యవసాయ హబ్బుగా కోడూరును మార్చడానికి స్పష్టమైన హామీ ఇచ్చారని ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డిలు అన్నారు.



# "ఏచూరి" "సంస్మరణసభ"ను జయప్రదం చేయండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప బ్యూరో - సూర్యవాస్తవం:** ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు సి.పి.ఎం. అఖిల భారత ప్రధాన కార్యదర్శి "సీతారాం ఏచూరి సమస్మరణ సభ"కు జిల్లాలోని ప్రముఖులందరూ వచ్చి జయప్రదం చేయాలని సి.పి.ఎం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన "ప్రెస్ మీట్" లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ఆహ్వానించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతు కడప జిల్లాలో కామ్రేడ్ సీతారాం ఏచూరి గారితో పరిచయం ఉన్న జె.ఎన్.యు. విద్యార్థులు పలు రంగాల్లో స్థిరపడ్డ వారు ఉన్నారని, పార్లమెంట్లో జిల్లా ఎం.పీ.లుగా గెలిచి ఏచూరితో పరిచయం ఉన్నవారు ఉన్నారన్నారు. ఏచూరి గురించి తెలిసిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వామపక్షాల నాయకులు ఉన్నారని, వారందరూ ఈ సంస్మరణ సభకు హాజం వుతారన్నారు. ముఖ్యఅతిథిగా సి.పి.ఎం. కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎం.ఏ. గఫూర్ హాజరవుతున్నారని తెలిపారు.

సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం మాత్రమే కాదు, భారత రాజ్యాంగం పీఠికలోని అంశాలకు రక్షకుడిగా తన జీవితాన్ని ధారపోశారన్నారు, ఆయన లౌకిక ప్రజాస్వామ్య భారతాన్ని శ్వాసించారు. సామ్యవాద దృష్టితో పాలన జరగాలని జీవించారు. భారత ప్రజాస్వామ్యంలో ఇప్పుడు ఆయన లేని లోటు పెద్ద శూన్యం అన్నారు. విలువలు కోసం నిబద్ధతతో ఆయన సాగించిన నడక ఎందరికో దారి చూపించిందన్నారు. దేశ భవిత కోసం ఆయన వెల్లడించిన ఆలోచనలని వ్యతిరేకించడానికి ప్రత్యర్థి పార్టీలు కూడా సాహసించ లేదన్నారు. చివరకు ఆయన శరీరాన్ని కూడా వైద్య విద్య కోసం ఢిల్లీ ఎయిమ్స్ కు అప్పగించారని కొనియాడారు. జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం చాన్సర్ పదవికి రాజీనామా చేయాలని ఇందిరా గాంధీనే నిలదీసిన విద్యార్థి నాయకుడు ఏచూరన్నారు. జేఎన్యు ఎన్నికల్లో ఇందిరా పెద్ద కోడలు మేనకా గాంధీ నే ఓడించ హ్యాండ్రిక్ విజయం సాధించిన విద్యార్థి సీతారాం ఏచూరి అన్నారు. ప్రభుత్వం విశ్వ విద్యాలయాన్ని మూసేస్తే ఆయన నాయకత్వంలో 40 రోజులు విశ్వ విద్యాలయాన్ని నడపగలిగారు విజయం సాధించారు. విశ్వవిద్యాలయం పనిచేస్తోంది వి.సి.నాగ చౌదరి సమ్మెలో ఉన్నారు అని బోర్డు పెట్టారు. అందుకే ఆయన విద్యార్థి ఉద్యమాలకు స్పూర్తిగా నిల బడ్డారన్నారు. అక్కడ నుంచి జాతీయ రాజకీయాల్లోకి నిటారుగా ప్రాపంచిక వామపక్ష మహావృక్షంగా ఎదిగారని కొని యాడారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ కోసం, 2004 - 2009 లో యూపీఏ కూటమి కోసం, 2023 లో ఇండియా కూటమి కోసం, ఆయన చేసిన కృషి భారత సంకీర్ణ రాజకీయాల చరిత్రలో అపురూప ఘట్టం అని గుర్తు చేశారు. కామన్ మినిమం ప్రోగ్రాం అమల్లోకి రావడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. దేశంలోని ఎందరో పేదల జీవితాలకు "ఉపాధి హామీ పథకం" రూపంలో అన్నం గిన్నెలో అన్నం అయ్యారన్నారు. ఆయన ఆలోచనలు ఎన్నో చట్టాలుగా రూపొందాయి అన్నారు. సీతారాం ఏచూరి జీవిత కాలం ప్రత్యర్థి బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో "దారి దీపం"తో పోల్చి కొనియాడారు అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీ.ఎం.లు మమతా బెనర్జీ, నారా చంద్రబాబు నాయుడు, ఎం.కే. స్టాలిన్, పెనరై విజయం తదితరులు ఎందరో నాయకులు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారని ఆయన గురించి ఒక అర పూట కడప జిల్లాలోని ప్రముఖులంతా వచ్చి కూర్చుని ఆయన ఆశయాల సాధనకు మాట్లాడుకోవడానికి ఈ సమస్మరణ సభ ఒక వేదికగా అందరూ భావించాలని, రావాలని సంస్మరణ సభ జయప్రద చేయాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ లో సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, డి.వై.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం గురించి మాట్లాడేది మీరేనా జగన్

## -కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి



**మైదుకూరు - సూర్య వాస్తవం:** సంక్షేమం గురించి మాట్లాడేది మీరేనా జగన్ అని కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి అన్నారు. మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు మండలం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రులు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తుంటే ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో వరదలు సంక్షేమంలోనూ అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో పెట్టిన హామీలలో అవ్వ-తాతలకు పెన్షన్ రూ.4000లు దివ్యాంగులకు రూ.6000లు అన్నా క్యాంటీన్లు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ మొదలగు హామీలు నెరవేర్చి దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు దిశగా ముందుకు పోతుంటే జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదు! అయ్యా! జగన్ మోహన్ రెడ్డి 2019 ఈ మేనిఫెస్టో అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3000లు పింఛన్లు ఇస్తామని చెప్పి అధికారం రాగానే మీరు చెప్పిన పింఛను 5 సంవత్సరాలలో పెంచలేక పోయినావు. మీరా మా ప్రభుత్వాన్ని ప్రశ్నించేది వరద బాధితులకు 1,00,000 రూపాయల విరాళం మాట కూడా నెరవేర్చలేదు మీ ప్రభుత్వం లో రైతులకు బాకీ పడ్డ ధాన్యం బకాయిలు కూడా 1674 కోట్లు సంక్షేమ నిధులను విడుదల చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది. రాష్ట్ర ప్రజలందరూ ఆయన పరిపాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు మీరు ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకుంటే మంచిది.

# వంద రోజుల్లో వెయ్యి అడుగులు ముందుకు

## - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు - సూర్య వాస్తవం:** రైల్వే కోడూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ఒక విజనరీ పాలన ఎలా ఉంటుందో ఈ వంద రోజుల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చూపించారని ఆమె అన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా ప్రతినిధులను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికని రూపొందించి ప్రజల సమస్యలను అక్కడికక్కడే తీర్చే విధంగా ప్రజాప్రతినిధుల చేత అడుగులు వేయించిన చంద్రబాబు నాయుడు పరదాల ప్రభుత్వ చూసిన రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎలా ఉంటుందో ఈ 100 రోజుల్లో ఆయన చూపించారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో భయంకర పరిస్థితులు వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కక్షపూరి ఆచారాలతో తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి వాళ్ళను వేధించి చిత్రహింసలు పెట్టి వాళ్ళ మీద కేసులు బనాయించి నరకయాతన చూపెట్టారని ఆమె పేర్కొన్నారు. దళితుల దగ్గర నుంచి మైనారిటీల వరకు ప్రతి ఒక్కరిని పొట్టన పెట్టుకున్న పార్టీ వైసీపీ పార్టీ అని ఆమె ధ్వజమెత్తారు గడచిన ఐదు సంవత్సరాలలో కేవలం రౌడీయిజం, గూండాయిజం, భూకబ్జాలు, అక్రమాలు, అక్రమార్కులు రాజ్యమేలారని ఆమె అన్నారు. మూడు పార్టీల ఆలోచనలు భిన్నంగా ఉన్నా ధ్యేయం రాష్ట్రాభివృద్ధే. మూడు పార్టీల ఆలోచనలు సిద్ధాంతాలు వేరైనా ధ్యేయం ఒక్కటేని అదే రాష్ట్ర అభివృద్ధి అని ఆమె అన్నారు. ఒక నియంతను ఓడించడానికి కూటమిగా ఏర్పడ్డామని, పరదాల పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించడానికి బిజెపి, జనసేనతో జతకట్టామని ఆమె అన్నారు. మొత్తానికి 70 ఏళ్ల వయసు పైబడిన ముఖంలో చిరునవ్వు జరగకుండా ఒంటిలో అలసత్వం కనపడలేదు అని అన్నారు.

## డయాలసిస్ కేంద్రాన్ని
# ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

**బంగారుపాళ్యం- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలంలో శుక్రవారం జరిగిన ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో డయాలసిస్ ప్రారంభోత్సవానికి విచ్చేసినసందర్భంగా, యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ నేరవేర్చారు. శుక్రవారం ఉదయం 10:45 గంటలకు బంగారుపాళ్యం మండలం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని డయాలసిస్ సెంటర్ ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను, నూతనంగా నిర్మించిన ఔట్ పేషెంట్ విభాగంను ఆయన ప్రారంభించారు. అనంతరం డయాలసిస్ పేషంట్లతో మంత్రి నారా లోకేష్ మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యన్.కోటూరు గ్రామం వద్ద నిర్వహించిన ప్రజా వేదికలో నారా లోకేష్ పాల్గోని ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ,నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారంటే ఆనాడు సీఎం జగన్ భయపడి నా మైక్ ను లాక్కున్నారని చెప్పారు. బంగారుపాళ్యంకు వస్తే ఆనాటి ప్రభుత్వం ఆదేశాలతో పోలీసులు నన్ను అడ్డుకున్నారని, కానీ నేను ఎక్కడా తగ్గకుండా పాదయాత్ర కొనసాగించడం జరిగిందన్నారు.



గతంలో ప్రజా ప్రతినిధులు ప్రజలను దూరం పెట్టారని, ముఖ్యమంత్రి నుండి సర్పంచ్ వరకు ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించి ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనే భావన ప్రజలలో వచ్చేలా పని చేయాలని ప్రస్తుతం ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. యువగళం పాదయాత్రను 2023 జనవరి 27న కుప్పం నుండి ప్రారంభించానని, 11 జిల్లాలు 97 నియోజకవర్గాలు, దాదాపు 2,000 గ్రామాలు, 3,132 కి.మీలు పాదయాత్ర చేసి అడుగడుగునా ప్రజలు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కళ్ళారా చూసి ముఖ్యమంత్రికి విన్నవించి బాబు సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. ఒక మంచి పని చేయాలంటే పట్టుదల, క్రమ శిక్షణ ఉండాలన్నారు.

గతంలో యువగళం పాదయాత్ర పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యంలో యువగళం దండయాత్రగా మారి విశాఖపట్నం వరకు తనను నడిపించిందని, బంగారుపాళ్యంను తన గుండెల్లో పెట్టుకుంటానని, అన్ని విధాల అభివృద్ధికి భాధ్యత తీసుకుంటానన్నారు. యువగళం పాదయాత్రలో ప్రతి 100 కి.మీ లకు ప్రజల సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా ప్రజల కోరిక మేరకు బంగారుపాళ్యంకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడిన 100వ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.3 కోట్ల ఖర్చుతో 5 పడకలతో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకుంటున్నామన్నారు. కలుషిత నీటిని తాగడం యువకులు కూడా కిడ్నీ సమస్యల బారినపడి డయాలసిస్ చేసుకోవలసిన పరిస్థితిని ఉందని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఇంటికి రక్షిత మంచి నీటిని అందించే పనులు త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి సంబంధించి సమస్యలను రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రికి వివరించడం జరిగిందని, సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, జే సి జి. విద్యాధరి, పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్, పలమనేరు శాసనసభ్యులు యన్.అమరనాథ్ రెడ్డి, నగరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, పీలేరు శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి, బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు,ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.





## పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేసిన కమిషనర్

**చిత్తూరు- సూర్యా వాస్తవం :** నగరంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమిషనర్ సంతపేట పీఎస్సీ హై స్కూల్ మైదానంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణను తనిఖీ చేసి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం కమిషనర్ వన్నియర్ బ్లాక్, బజార్ స్ట్రీట్, హైరోడ్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులు సక్రమంగా, సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఉదయం 8 గంటలకల్లా ప్రధాన రహదారులు, వీధులు శుభ్రం చేసే పనులు పూర్తి చేయాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలన్నారు. డంపర్ బిన్లలో చెత్త సకాలంలో క్లియర్ చేయాలని, డంపర్ బిన్ల వద్ద అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్దేశించిన సమయం వరకు పారిశుధ్య కార్మికులు పనులు చేసేలా పర్యవేక్షించాలని వార్డు కార్యదర్శులు, సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లోకానాథం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్



**బంగారుపాళ్యం - సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గుండ్లకట్టమంచి గ్రామంలో గురువారం రాత్రి జరిగిన కరెంట్ షాక్ కు గురై చనిపోయిన నాగయ్య(73) అతని మనవడు రాజ్ కుమార్(22) మృతదేహాలకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పూతలపట్టు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ పరామర్శించారు. ఒకే కుటుంబంలో ఇలా జరగడం చాలా బాధాకరమని సునీల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా, రాష్ట్ర వైఎస్ఆర్టిపి ప్రధాన కార్యదర్శి పొన్నేరి దామోదరం, మాజీ సర్పంచి చంద్రారెడ్డి మొగిలి రెడ్డి జయదేవ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

## స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలి



**చిత్తూరు- సూర్యా వాస్తవం :** స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని నగరపాలక ఆరోగ్య అధికారి డా.అనిల్ కుమార్ నాయక్ పిలుపునిచ్చారు. నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు.. నగరంలో జైహింద్ పాఠశాలలో విద్యార్థులు, మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి ర్యాలీ, స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంహెచ్వో మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత కోసం విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వాములు కావాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మానవుల ఆరోగ్యం బాగుంటుందని, ఈ విషయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అంశంపై నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా నగరంలోని నాగాలమ్మ ఆలయం వద్ద నిల్వ నీటిలో ఆయిల్స్ బాల్స్ వేశారు. నగరంలోని అన్ని వార్డు పరిధిలో నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాంథం, నరసింహ, హెచ్ఎం లు బాల సుబ్రహ్మణ్యం, ముక్తార్ అహ్మద్, కల్పన, వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.





## ప్రశాంతంగా వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియ

**చిత్తూరు- సూర్యా వాస్తవం:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగర/ పురపాలక సంఘాల పరిధిలోని వార్డు కార్యదర్శుల బదిలీల ప్రక్రియ చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు.. నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వివిధ కేటగిరీల్లో బదిలీల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు వారికి కేటాయించిన కౌంటర్లో రిజిస్ట్రేషన్ చేసుకుని సంబంధిత అధికారుల వద్ద కౌన్సెలింగ్ కు హాజరయ్యారు. అధికారుల బృందం కేటగిరీల వారీగా అభ్యర్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. వార్డు కార్యదర్శుల వారీగా క్యాటగిరి ప్రకారం కౌన్సిలింగ్ ప్రక్రియ సజావుగా పూర్తి చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో వార్డు అడ్మిన్ కార్యదర్శులు - 18, ప్రణాళిక కార్యదర్శులు -18, అమినిటీ కార్యదర్శులు - 15, వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు - 16, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులు -17, వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్యదర్శులు - 30 చొప్పున మొత్తం 114 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్, పలమనేరు, పుత్తూరు, పుంగనూరు, నగరి కమిషనర్లు, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఏసీపీ రామకృష్ణుడు, ఇంజనీరింగ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ




**శాంతిపురం - సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా కలెక్టర్, కుప్పం కడ పిడి వికాస్ మర్మత్ ఆదేనుసారం మండల పరిధిలో రెండు వారాలుగా సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఇందులో భాగంగా శాంతిపురం మండలం చిన్నారి దొడ్డి గ్రామంలో శుక్రవారం సంపూర్ణ పారిశుద్ధ కార్యక్రమంలో ముళ్లపొదలు తొలగించడం చెత్త దిబ్బలు, పేడదిబ్బలు, నీటి ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేయడం, మురికి కాలువలు శుభ్రం చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. వీటి వలన అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమం పై ఆ పంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి దొడ్డి పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ రేణుక బాలసుబ్రమణ్యం, శ్రీనివాసులు రెడ్డి (కే.సీ.ఆర్ ) జయరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టెంపో ట్రావెలర్‌ను ఢీకొన్న బొలెరో




**బంగారుపాలెం - సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం,బంగారుపాలెం మండలం, శుక్రవారం ఉదయం 6:30 గంటలకు పలమనేరు నుండి చిత్తూరు వైపు వస్తున్న టెంపో ట్రావెలర్ ని వెనుక నుండి బొలెరో వాహనం స్పీడ్ బ్రేకర్ దగ్గర డ్రైవర్ బ్రేక్ వేయడంతో ముందువైపు వెళుతున్న టెంపో ట్రావెలర్‌ని ఢీకొనడం జరిగింది.బైరెడ్డిపల్లి కు చెందిన బొలెరో వాహనం డ్రైవర్ విజయకుమార్, వయస్సు 24 సంవత్సరాలు, ఇతనికి యాక్సిడెంట్లో కాలు ప్యాక్చర్ అయినది.మరొక వృద్ధునికి స్వల్ప గాయమైంది. సమాచారం అందుకున్న బంగారుపాళ్యం పోలీసులు వెంటనే క్షతగాత్రులను బంగారు పాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై బంగారుపాళ్యం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్ఎన్ రవితేజకు ప్రశంసా పత్రం అందజేత



**బంగారుపాళ్యం - సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామ పంచాయతీకి చెందిన టిడిపి యువ నాయకుడు ఆర్ఎన్ రవితేజకు మన టిడిపి, సోషల్ మీడియా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందున లోకేష్ బాబు నుండి ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర నుండి గత ఎన్నికలలో విజయం సాధించేంత వరకు మీరు పడిన కష్టం గర్వించ దగ్గదని పార్టీ ఎప్పటికీ మీకు రుణపడి ఉంటుందని కొనియాడారు.

## పవర్‌స్టార్ ఈజ్ బ్యాక్..



ఏపీ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రజాసేవకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో 'హరి హర వీర మల్లు' సినిమా షూటింగ్‌కి తగిన సమయం కేటాయించలేకపోయిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ సినిమా మొదటి భాగంలో మిగిలిన షూటింగ్‌ను పూర్తి చేసేందుకు మేకర్స్‌కి పవన్‌కళ్యాణ్ గ్రీన్‌సిగల్ ఇచ్చారు. దీంతో ఈనెల 23వ తేదీ నుంచి విజయవాడలో ఈ సినిమా కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరించ బోతున్నామని నిర్మాతలు తెలిపారు. ఈ భారీ యుద్ధ సన్నివేశాలను 400 మంది సిబ్బందితో పాటు భారీ సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులు, ఫైటర్లతో షూట్ చేయనున్నారు. వీరితోపాటు నాజర్, రఘుబాబు, సునీల్, అభిమన్యు సింగ్, అయ్యప్ప వంటి నటులు కూడా ఈ చిత్రీకరణలో భాగం కానున్నారు. బాలీవుడ్ నటులు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈచిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడుగా నటిస్తున్న 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

# భయపడితే పర్యవసానం ఏంటి?

- హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'ఫియర్'. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. దర్శకురాలు డా. హరిత గోగినేని రూపొందిస్తున్న ఈ చిత్రంలో అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 60కి పైగా అవార్డ్సలను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ సినిమాకి సంబంధించి తెలుగు టీజర్‌ను హీరో రానా, తమిళ టీజర్‌ను విజరు సేతుపతి, కన్నడ టీజర్‌ను కిచ్చా సుదీప్, మలయాళ టీజర్‌ను దిలీప్, హిందీ టీజర్‌ను ఇమ్రాన్ హష్మి సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈ చిత్ర టీజర్ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.



నిర్మాత ఏఆర్ అభి మాట్లాడుతూ,'మా ఆవిడ హరిత చెప్పిన సస్పెన్స్ థ్రిల్లర్ కథ నాకు బాగా నచ్చింది. ఇంట్లో నన్ను భయపెట్టే ఆవిడ "ఫియర్" సినిమాతో ప్రేక్షకుల్ని కూడా ఈజీగా భయపెడుతుందని నమ్మాను (నవ్వుతూ). మా మొదటి సినిమా 'లక్కీ లక్ష్మణ్'కి ఎలా సపోర్ట్ చేశారో ఈ సినిమాకు కూడా అలాగే సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా' అని అన్నారు.

'తన జీవితంలో కొన్ని అనుకోని సందర్భాల్లో ఒక అమ్మాయి భయపడితే ఆ పర్యావసనాలు ఎలా ఉంటాయి అనేది ఈ మూవీ కథ. ఈ సినిమాను మీరు థియేటర్‌లోనే ఎంజారు చేయాలి. ఈ సినిమా తప్పకుండా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది' అని డైరెక్టర్ డా.హరిత గోగినేని చెప్పారు. హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, 'టీజర్ చూశాక నా స్ట్రెస్ మొత్తం పోయింది. నేను ఈ సినిమాలో చేసిన రోల్ చాలా సంతృప్తిని ఇచ్చింది' అని తెలిపారు.

## నువ్వే ఇష్టం నాన్న..

సుధీర్ బాబు నటిస్తున్న నయా సినిమా 'మా నాన్న సూపర్ హీరో'. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సీఏఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి.సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ 'నాన్న..' అంటూ సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ప్రతి కొడుకు తన తండ్రికి హార్ట్‌ఫుల్‌గా రాసే ప్రేమ లేఖ లాంటి అనుభవాన్ని ఇచ్చే ఈ సాంగ్‌లో కొడుకు తన తండ్రి పట్ల ఉన్న ప్రేమ, అభిమానాన్ని అందంగా ప్రజెంట్ చేశారు. తన తండ్రి తనను పూర్తిగా నెగ్లెట్ చేసినప్పటికీ, అతనితో సమయం గడపడానికి కొడుకు ఆనందపడతాడు. జై కృష్ణ అద్భుతమైన నెంబర్‌ని స్కోర్ చేశారు. లక్ష్మీ ప్రియాంక లిరిక్స్ భావోద్వేగాలను ఇంటెన్స్‌గా ప్రజెంట్ చేస్తోంది. నజీరుద్దీన్ వోకల్స్ డెప్త్‌ని యాడ్ చేశాయి. రాజు సుందరం కొరియోగ్రఫీ ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంది. సుధీర్ బాబు కూల్‌గా కనిపించారు. షాయాజీ షిండే యారగెంట్ ఫాదర్‌గా తన నేచర్ చూపించారు. ఈ సాంగ్ విజువల్స్ హత్తుకునేలా ఉన్నాయి. ఈ సాంగ్ తండ్రీ కొడుకుల బాండింగ్‌కి మెమరబుల్ ట్రిబ్యూట్‌లా ఉంది అని చిత్ర యూనిట్ తెలిపింది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సాయిచంద్, రాజు సుందరం, శశాంక్, ఆమని కీలక పాత్రలు పోషిస్తున్నారు. అక్టోబర్ 11న ఈ సినిమా విడుదల కానుంది.





# సంజు, అభిమన్యు సెంచరీలు

**◆ నిరాశ పర్చిన సూర్యకుమార్ ◆ ఇండియా -'డి' 349 ఆలౌట్**

**◆ ఇండియా-'సి' జట్టు 216/7**

**అనంతపురం-సూర్య వాస్తవం:** దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగుతోంది. అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఇండియా 'ఎ', 'సి', జట్ల మధ్య, ఇండియా 'బి', 'డి' జట్ల మధ్య ఆఖరి రౌండ్ రెండోరోజు మ్యాచ్‌లు జరిగాయి. ఇండియా-డి ఆటగాడు సంజు శాంసన్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఇండియా-బి బౌలర్ నవ్‌దీప్ సైనీ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఇండియా-బి జట్టు కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ టోర్నీలో రెండో సెంచరీ నమోదు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ కేవలం ఐదు పరుగులు చేసి నిరాశపరిచాడు. మరో మ్యాచ్‌లో ఇండియా-ఎ జట్టులో శాశ్వత్ రావత్ 124, అవేశ్‌ఖాన్ అర్ధసెంచరీ సాధించారు. ఇండియా-సి జట్టులో అభిషేక్ పోరెల్ అర్ధ సెంచరీ చేశాడు. ఓవర్‌నైట్ స్కోర్ 306/5 పరుగులతో ప్రారంభించిన ఇండియా-డి జట్టు.. ఇండియా బి బౌలర్ నవ్‌దీప్ సైనీ దాటికి 87.3 ఓవర్లలో 349 పరుగులకు ఆలౌట్ అయ్యింది. నవదీప్‌శైనీ (5 వికెట్లు) నిప్పులు చెరిగే వేగంతో బంతులను సందించాడు. దీంతో శుక్రవారం ఉదయం 43 పరుగులు మాత్రమే చేసి మిగితా 5 వికెట్లను ఇండియా 'డి' జట్టు కోల్పోయింది. అనంతరం ఇండియా 'బి' జట్టు ఆటముగిసే సమయానికి 56 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. జట్టులో కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ మరోసారి 116 పరుగులు చేశాడు. ఇండియా 'డి' బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, ఆదిత్య థాకరే 2 వికెట్లు తీసుకున్నారు.

**ఇండియా-'సి' 216/7**

ఇండియా 'ఎ' బౌలర్ అకీబ్ ఖాన్, సామ్స్ ములానీ ధాటికి ఇండియా 'సి' జట్టు ఆట ముగిసే సమయానికి 7 వికెట్లు కోల్పోయి 216 పరుగులు చేసింది. అకీబ్ ఖాన్ 3, సామ్స్ ములానీ 2 వికెట్లు తీసుకున్నారు. ఇండియా 'సి' జట్టులో అభిషేక్ పోరెల్ అర్ధ సెంచరీ సాధించాడు. 113 బంతులు ఎదుర్కొన్న అభిషేక్ 9 ఫోర్లతో 82 పరుగులు చేశాడు. బాబా ఇంద్రజిత్ 34, రుతురాజ్ గైక్వాడ్ 17, సాయి సుదర్శన్ 17 పరుగులు చేశారు. నారంగ్ 35, వైశాక్ 14 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు.



# 2036 ఒలింపిక్స్‌కు సిద్ధం కావాలి!

**- అథ్లెట్లతో క్రీడామంత్రి మన్‌సుఖ్ మాండవియ**

**హైదరాబాద్ సూర్య వాస్తవం:** 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం అందించేందుకు భారత్ సంకల్పంగా ఉంది. ఒలింపిక్స్ స్థాయిలో పతకాలు సాధించేలా మన క్రీడాకారులను తీర్చిదిద్దాలని కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ పర్యటనలో భాగంగా గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి స్టేడియంతో పాటు సారు సెంటర్‌ను కేంద్ర మంత్రి సందర్శించారు. జిఎంసీబీ స్టేడియం, సారు సెంటర్‌లో క్రీడా వసతులను పరిశీలించి, క్రీడాకారులతో ముచ్చటించారు. పారా ఒలింపిక్స్ మెడలిస్ట్ దీప్తి జీవాంజి సహా పలువురు అథ్లెట్లను మాండవియ సత్కరించారు. ఇండోర్ స్టేడియంలో అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధుతో కలిసి బ్యాడ్మింటన్ ఆడారు. హాకీ, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడాకారులతో కేంద్రమంత్రి మాట్లాడారు.



**క్రీడాభివృద్ధికి సహకరించండి :**

తెలంగాణ రాష్ట్ర క్రీడాభివృద్ధికి సహకారం అందించాలని శాట్ చైర్మన్ కే. శివసేనా రెడ్డి కేంద్ర మంత్రి మాండవియను కోరారు. ఖేలో ఇండియా నిధులను కేటాయించటంతో పాటు రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ యూనివర్శిటీకి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ప్రపంచ శ్రేణి క్రీడా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని.. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ఆతిథ్య వేదికగా హైదరాబాద్‌ను పరిశీలించాలని శివసేనారెడ్డి కోరారు.


# మాళవిక పరాజయం

**- చైనా ఓపెన్ సూపర్ సిరీస్ 2024**

**చెంగ్డూ (చైనా) :** చైనా ఓపెన్ సూపర్ సిరీస్ 1000 టోర్నమెంట్‌లో భారత పోరాటానికి తెరపడింది. భారత్ నుంచి బరిలోకి దిగిన షట్లర్లు అందరూ తొలి రౌండ్లోనే ఓటమి చెందగా.. మాళవిక బాన్సోద్ మాత్రమే మహిళల సింగిల్స్‌లో సంచలన విజయాలతో ముందుకెళ్లింది. కానీ శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో పరాజయం పాలైన మాళవిక బాన్సోద్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. నాల్గో సీడ్, జపాన్ స్టార్ అకానె యమగూచి 21-10, 21-16తో వరుస గేముల్లో మాళవిక బాన్సోద్‌పై విజయం సాధించింది. 35 నిమిషాల క్వార్టర్‌ఫైనల్లో తొలి గేమ్‌లో తడబడినా.. రెండో గేమ్‌లో మాళవిక గొప్ప పోరాట స్ఫూర్తి చూపించింది. బిడబ్ల్యుఎఫ్ సూపర్ సిరీస్ 1000 టోర్నమెంట్‌లో మాళవికకు ఇదే కెరీర్ తొలి క్వార్టర్‌ఫైనల్ కావటం విశేషం.



## మండల ప్రత్యేక అధికారిగా షేక్ ఇమ్రాన్ బాధ్యతలు..!



**దువ్వూరు– సూర్య వాస్తవం :** దువ్వూరు మండల ప్రత్యేక అధికారిగా షేక్ ఇమ్రాన్ బాధితులు చేపట్టారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి అయిన షేక్ ఇమ్రాన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యలను వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రత్యేక అధికారిని ఎంపీడీవో శివప్రసాద్, సూపరింటెండెంట్ నాగేంద్రబాబు, ఏపీవో డాక్టర్ వసంత కుమార్ తదితర అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక సహాయ పరికరాల శిబిరం



రైల్వే కోడూరు – సూర్య వాస్తవం: రైల్వే కోడూరులోని ఐదు మండలాల యందు విభిన్న ప్రతిభావంతులకు 24 వ తేదీన సహాయ పరికరాల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించబడుతున్నది. రైల్వే కోడూరు లోని ఐదు మండలాల విభిన్న ప్రతిభావంతులు వారికి కావలసిన పరికరాల కోసం వారి వారి మండలాలలో నిర్వహించబోయే శిబిరంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ప్రత్యేక శిబిరానికి హాజరయ్యే విభిన్న ప్రతిభావంతులు ఆధార్ కార్డు, యు డి ఐ డి కార్డు, సదరం సర్టిఫికెట్, రెండు పాస్పోర్టు సైజు ఫోటోలు వెంట తీసుకుని రావలెను. ఈ శిబిరం జిల్లా సంక్షేమ సంచాలకుల ఆధ్వర్యంలోనిర్వహించడం జరుగుతుందని ఐదు మండలాలలోని విభిన్న ప్రతిభావంతుల నాయకులు ప్రతి ఒక్కరికి తెలియజేసి వారికి అవసరమైన పరికరాలు అందే విధంగా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని యు డి ఐడి కార్డు ఖచ్చితంగా ఉండేలా అవగాహన కలిగించాలని విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## రేపు డిసిసి అధ్యక్షుడిగా గాజుల భాస్కర్ ప్రమాణస్వీకారం



రాయచోటి– సూర్య వాస్తవం: అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవము, నూతన జిల్లా అధ్యక్షునిగా తన ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం 11 గంటల నుండి 12 వరకు మదనపల్లి రోడ్డు వైపు ఉన్న అజయ్ లాడ్జి ఎదురుగా కాంగ్రెస్ కార్యాలయంలో ఉంటుందని డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం రాయచోటిలో జరుగు పార్టీ కార్యాలయ ప్రారంభో త్సవమునకు మరియు తన ప్రమాణ స్వీకరణ మహోత్సవమునకు అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గ అభ్యర్థులుగా పోటీచేసిన వారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అనుబంధ నాయకులు, పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు తప్పకుండా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన వైసీపీ నేత ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి..!



**దువ్వూరు– సూర్య వాస్తవం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి శుక్రవారం విజయవాడలోని తాడేపల్లెలో కలిశారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ జిల్లాలోని రాజకీయాలపై చర్చించినట్లు తెలిపారు. శంకర్ రెడ్డి యోగక్షేమాల గురించి జగన్ రెడ్డి అడిగి తీసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించినట్లు శంకర్ రెడ్డి తెలిపారు.

## మొక్కలు మానవాళి మనుగడకు మూలాధారం



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** మొక్కలు మానవాళి మనుగడకు మూలా ధారమని ఎంపీడీవో వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తుందని ప్రతి ఒక్కరూ ఇంటి పెరట్లో, రహదారి ఇరుపక్కల మొక్కలు నాటాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వ స్థలాలలో, కార్యాలయంలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ చంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి, రజనీష్ రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

**- మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన**
**- మత్తుకు యువత చిత్తు- దేశ అభివృద్ధికి చేటు**
**- మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం.. దేశ అభివృద్ధికి తోడ్పడుదాం**



**మైదుకూరు– సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గంలోని కాజీపేట మండలంలో ఉన్న సాహిత్య డిగ్రీ కళాశాలలో కరెస్పాండెంట్ సాయిరాం రెడ్డి, ప్రిన్సిపల్ సంజీవరెడ్డి ఆదేశాల మేరకు నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప జిల్లా వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాలకొండయ్య, మదర్ తెరిసా ఫౌండేషన్ విజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు గంజాయి, మత్తు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్, తెలుగు లెక్చరర్ భూమిరెడ్డి రవికళ్యాణ్, మాల కొండయ్య, విజయ్, నవీన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు నిర్మూలన మనందరి బాధ్యత అని మత్తుకు యువత చిత్తు దేశ అభివృద్ధికి చేటువని మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం. దేశాభివృద్ధికి తోడ్పడుదామంటూ యువత ఎక్కువగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని,



దానివల్ల సమాజంలో అసాంఘిక కార్యకలాపాలుపెరుగుతున్నాయని తెలిపారు. మత్తులో ఉన్న యువకులు ఇతరులతో అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేయడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. మాదకద్రవ్యాల సరఫరాదారులు మరియు వినియోగదారులు ఇద్దరూ శిక్షార్హులని, ప్రభుత్వ నార్కోటిక్స్ చట్టాలు ఈ విషయంలో చాలా కఠినంగా అమలవుతున్నాయని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులు, యువత చదువును నిర్లక్ష్యం చేస్తూ తమ భవిష్యత్తును చీకట్లో నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, మరియు వ్యక్తిత్వ వికాసంలో మార్పులు రావడం వల్ల వారి జీవితాలు దారుణంగా మారిపోతున్నాయని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, నైతిక విలువలు పెంచుకొని మంచి నడవడికలను పెంపొందించుకోవాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులు తమ జీవితంలో ఉన్న లక్ష్యాలను సాధించడంలో మత్తు పదార్థాలు పెద్ద అడ్డంకిగా నిలుస్తాయని ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థులకు గంజాయి, మత్తు, మాదకద్రవ్యాల ధ్వంసకారి ప్రభావాలను వివరించడంతో పాటు, ఈ పదార్థాలకు దూరంగా ఉండడంలో సమాజానికి, కుటుంబాలకు వారు అందించే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ మ్యూజియం భవనాన్ని విద్యాశాఖకు అప్పగించాలి

**- జిల్లా కలెక్టర్‌కు ఫ్యాప్టో జిల్లా శాఖ వినతి**



**కడప సిటీ – సూర్య వాస్తవం :** కడప కార్పొరేషన్ వారి స్వాధీనంలో ఉన్న సైన్స్ మ్యూజియం భవనాన్ని విద్యా శాఖకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్, సెక్రెటరీ జనరల్ షేక్ మొహమ్మద్ ఇర్షాద్‌లు డిమాండ్ చేశారు. సైన్స్ మ్యూజియం భవనాన్ని విద్యా శాఖకు అప్పగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలనాధికారి కె.విజయ్ కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్, షేక్ మొహమ్మద్ ఇర్షాద్‌లు మాట్లాడుతూ కడప నగరంలోని చెన్నూరు బస్టాండ్ వద్ద విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వనరుల కేంద్రం, సైన్స్ మ్యూజియంలు నిర్మించి కొనసాగించేవారన్నారు. వీటిలో ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు ఇవ్వడంతో పాటు, విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిట్ల ప్రదర్శనకు వినియోగించే వారని పేర్కొన్నారు. అయితే గత కొంతకాలంగా నిధుల కొరత కారణంగా సైన్స్ ప్రదర్శనలు నిలిచిపోయాయని తెలిపారు. ఈ భవనాలను కడప కార్పొరేషన్ అధికారులు స్వాధీన పరుచుకొని అందులో ఆధార్ సెంటర్ ను నిర్వహిస్తున్నారన్నారు. కార్పొరేషన్ అధికారులు భవనాన్ని స్వాధీనపరచుకోవడం వల్ల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయుల శిక్షణల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దీంతోపాటు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు నిర్వహించే సైన్స్ ఎగ్జిబిట్ల ప్రదర్శనలు పూర్తిగా ఆగిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సైన్స్ ప్రదర్శనలను తిరిగి ప్రారంభించేందుకు సమగ్ర శిక్ష పథకం నుండి 12 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులను వినియోగిస్తూ సైన్స్ మ్యూజియం ను తిరిగి ప్రారంభించాలంటే ఆ భవనాల్లో కొనసాగుతున్న ఆధార్ సెంటర్లను ఖాళీ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై జోక్యం చేసుకొని విద్యా వనరుల కేంద్రం మరియు సైన్స్ మ్యూజియం భవనాలను విద్యాశాఖకు అప్పగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎమ్.డి ఇలియాస్ భాష, ఏపీటీఎఫ్ (257) జిల్లా అధ్యక్షులు టి.ఖాదర్ భాష, ఏపీటీఎఫ్ (1938) జిల్లా అధ్యక్షులు ఆర్.అబ్దుల్లా, యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహా రావు, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఆర్.హరి కొండయ్య, ఏపీటీఎఫ్(257) నాయకులు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన తిరుమల లడ్డును గత ప్రభుత్వం అపవిత్రం చేసింది




**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** హిందువుల పవిత్ర ఆరాధ్యమైన కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రమైన ప్రసాదం లడ్డూను గత ప్రభుత్వం అధికారంలో భ్రష్టు పట్టించిన వారిని కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ ధార్మిక నాయకుడు రామకృష్ణయ్య బీజేపీ నాయకుడు కృష్ణయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగ దైవం సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రమైన ప్రసాదాన్ని రాజకీయం చేసి ఎంతో పవిత్రమైన ప్రసాదంలో నెయ్యికి బదులుగా పశువుల కొవ్వు పదార్థాలను వేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని వారు మండిపడ్డారు. అంతేకాకుండా పవిత్రమైన తిరుమల కొండపై అన్య మతస్తులకు పరిపాలన ఇప్పించి దేవాలయాన్ని, తిరుమల ప్రాంతమంతా కూడా భ్రష్టు పట్టించాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలలో ఇలాంటివి జరగకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకొని పవిత్రమైన ప్రసాదంలో కలుషితం జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కడియాల వెంకట సూర్య ప్రసాద్, కోశాధికారి యనమల విశ్వనాథ్, ఆర్ఎస్ఎస్ అనంతరెడ్డి,ఎలమంద వెంకటరమణ, పసుపులేటి వెంకటరమణయ్య, నూకల రవీంద్ర ,రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే టిడిపి ధ్యేయం

**- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**

**ప్రొద్దుటూరు– సూర్య వాస్తవం :** పేదల సంక్షేమమే టిడిపి ధ్యేయమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డులోని విజయకుమార్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్‌ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్న క్యాంటిన్‌ను గత ప్రభుత్వం విస్మరించిందని పేదల పక్షపాతి టిడిపి ప్రభు త్వం పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే ధ్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పున:ప్రారంభించిందని వివరించారు. అనంతరం భోజనాల నాణ్యతపై అక్కడ భోజనం చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలతో కలసి అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు బద్వేలి రవీంద్రారెడ్డి, వారి పెద్దనాన్న బద్వేలి రాఘవరెడ్డి జ్ఞాపకర్థం నేడు 500 మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేయగా, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, పురపాలక కమిషనరు రఘునాధరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గంగమ్మ హుండీ ఆదాయం రూ.1,65,085లు



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** అనంతపురం గ్రామంలో వెలిసిన గంగమ్మ తల్లి హుండీ ఆదాయం రూ. 1,65,085లు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ అధ్యక్షతన శుక్రవారం హుండీ లెక్కింపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు. హుండీ ఆదాయం రెండు నెలలకు సంబం ధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, జెఆర్ మధుసూదన్ రెడ్డి, మార్కండేయ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో
## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛతాహి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తరుణ్ ఇంద్ర శేఖర్ ప్రిన్సిపల్ టి.చంద్రశేఖర్ రెడ్డి ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేత బృందం పాల్గొన్నారు.

## దొరసానిపల్లె గ్రామంలో
## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పర్యటన



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మండలంలోని దొరసానిపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి వంద రోజుల పాలన పూర్తయిన సందర్భంగా సచివా లయం సమీపంలో ఏర్పాటు చేసిన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలిపి, వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు సమయానికి అందుతు న్నాయా లేదా అని తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకుడు సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ కీలకమైంది




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని వెంకటేశ్వర పిజి కళాశాల కరస్పాండెంట్ హరి నారాయణ సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో పిజి కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా పిజి కెమిస్ట్రీ విద్యార్థులు విద్యార్థులు కళాశాలలో కోర్సును పూర్తి చేసి వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు పొందారని వివరించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, అంకిత భావంతో విద్యనభ్యసించాలని సూచించారు. అనంతరం ఎస్వీ పిజి కళాశాల ప్రిన్సిపాల్ రామమోహన్ మాట్లాడుతూ పిజి కెమిస్ట్రీ విద్యార్థులకు ఫార్మా రంగంలో మంచి భవిష్యత్తు వుందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపాల్ శారద, అధ్యాపకులు సురేంద్ర, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత మనందరి బాధ్యత
### - ఏపిజిబి మేనేజర్ మనోహర్




**వీరబల్లి - సూర్య వాస్తవం:** స్వచ్ఛత మనందరి బాధ్యత అని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్ పై విద్యార్థులకు ఏపిజిబి వీరబల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రసంగాల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ప్రతిఒక్కరు చెత్తను వీధుల్లో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండ ఇతరులు కూడ చెత్త వేయకుండా చూడాలని కోరారు. ఎస్డీకేఆర్ కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతు స్వచ్ఛ భారత్ ప్రారంభించిన నాటినుండి ప్రజల చేతుల్లో చీపురులు చేత పట్టుకొని వీధులను ఊడ్చి వేయడం చెత్త చెదరాన్ని తొలగించడం ఒక అలవాటుగా మారిపోయిందని తెలిపారు. విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు ప్రపంచంలోని అత్యంత మురికి దేశాల్లో భారత దేశం ఒక్కటని అలాంటి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి ప్రతి ఒక్క విద్యార్థి నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ యెస్ యెస్ విద్యార్థులు కళాశాల సిబ్బంది అంజలి, నాగయ్య, లక్ష్మణ్, శ్రీను బ్యాంక్ సిబ్బంది అశ్రఫ్, మణి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ

- ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, తనను ఆరుసార్లు ఆదరించిన ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని దొరసానిపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థ లు గాడి తప్పాయని, అనుభవం ఉన్న నాయకుడు చంద్రబాబు సీఎం అవ్వగానే వాటికి నూతనోత్తేజం తీసికొని వచ్చారన్నారు. గత ప్రభుత్వం కీలు బొమ్మలుగా సర్పంచిలను మారిస్తే కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో వాటికి నిధులు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారన్నారు. దొరసానిపల్లె గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని, దొరసానిపల్లె గ్రామాన్ని దత్తత గ్రామంగా రానున్న కాలంలో అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు.

ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలో జరిగిన అభివృద్ధిని గుర్తించాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అంతులేని అప్పులు ఉన్నప్పటికీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అధికారంలో వచ్చిన వెంటనే పింఛన్ ను ఒకేసారి వేయి పెంచి 4000కు పెంచడం, ఒకే రోజు 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి రూ.4,048 కోట్లు పంపిణీ చేయడం, నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, రూ.1674.47 కోట్ల తో ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లింపు, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని వివరించారు. దీపావళి పండగ పురస్కరించుకొని ఉచిత సిలిండర్ పథకాలను కూడా ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తుందన్నారు.

మొన్నటి విజయవాడ తుఫాన్ వలన ఎంతో నష్టం చేకూరిన ప్రభుత్వం వాటన్నిటిని తట్టుకొని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. వరదల సమయంలో 70 సంవత్సరాలు పైబడిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక యువకుడిలా పది రోజులపాటు బస్సులోనే బస చేసి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ వరద బాధితులను ఆహారం అందిస్తూ వారికి అందాల్సిన సౌకర్యాల గురించి పర్యవేక్షిస్తూ ఉండడం మన ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకునే పుణ్యమని కొనియాడారు. ఒక విజన్ ఉన్న నాయకుడు మన చంద్రబాబు నాయుడు అని అలాంటి నాయకుడు ఉన్నంతవరకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, స్థానిక సర్పంచ్ ఆరవ ఈశ్వరమ్మ, తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్, స్థానిక నాయకులు పాతకోట భాస్కర్ రెడ్డి, మాడెం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి, మండల కన్వీనర్ బోడేల బాబులరెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, మండల అధికారులు ఎంపీడీవో కుళాయమ్మ, పశు వైద్యాధికారిని డాక్టర్ సరస్వతి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విద్యార్థులలో సామాజిక సంక్షేమాన్ని
# పెంపొందించడం ఎన్ఎస్ఎస్ లక్ష్యం

- వైఎస్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ జయరామి రెడ్డి




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** విద్యార్థులలో సామాజిక సంక్షేమాన్ని పెంపొందించడం ఎన్ఎస్ఎస్ లక్ష్యమని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.జయరామి రెడ్డి కొనియాడారు. శుక్రవారం స్థానిక వై ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు ప్రొద్దటూరు మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా స్వచ్ఛత హి సేవ 2024 ప్రోగ్రాం కు సంబంధించి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్. ఎస్. ఎస్. అనేది పక్షపాతం లేకుండా సమాజానికి సేవలు అందించే కళాశాలల్లోని యువ విద్యార్థుల స్వచ్ఛంద సంఘం అని, ఇది విద్యార్థులలో సామాజిక సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సమాజ సేవల ద్వారా వారి వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో నిజంగా సహాయపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొద్దటూరు మున్సిపల్ కమీషనర్ జి. రఘునాథరెడ్డి విచ్చేసి, విద్యార్థులను ఉద్దేశించి ఉన్నత చదువులు చదువుతున్న నేటి యువతకు చదువు, విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం పెంపొందించుకోవాలని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్. ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఎస్. కిరణ్ ,ఎన్. హరినాథ్ రెడ్డి ప్రొద్దటూరు మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో కాలేజీ ఆవరణంలోని వ్యర్థపథార్థాలను తొలగించారు. కో-ఆర్డినేటర్స్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక శిబిరాల సమయంలో, వనరుల కొరత ఉన్నప్పటికీ మంచి జీవితాన్ని ఎలా గడపాలో గ్రామాల లోని ప్రజల నుండి వాలంటీర్ నేర్చుకుంటారు, సామాజిక బాధ్యతను పెంపొందించుకుంటారని, విలువ విద్య ఆచరణాత్మక పాఠాలను పొందుతారు. ఎన్. ఎస్. ఎస్. నుండి వచ్చిన అనుభవాలతో, స్వచ్ఛంద సేవకులందరూ సానుకూల ఆలోచనలతో గౌరవప్రదమైన జీవితాన్ని ఎలా గడపాలో నేర్చుకుంటారని, ఏదో ఒక విధంగా లేదా ఇతర మార్గాల ద్వారా దేశ వృద్ధికి దోహదపడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇతర విభాగాధిపతులు, భోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లె - కర్ణాటక సరిహద్దులో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రైవేటు బస్సు ఢీకొని యువకుడు దుర్మరణం..
- ఘటనా స్థలంలోనే వేరైన తల, మొండెం...



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం :** మదనపల్లె - కర్ణాటక సరిహద్దు లోని రాయల్పాడు వద్ద గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా, అతని తల, మొండెం వేర్వేరుగా ఎగిరి పడ్డాయి. రాయల్పాడు ఎస్ఐ యోగేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం, చీకలబైలుకు చెందిన గుర్రప్ప కుమారుడు గుణశేఖర్ ద్విచక్ర వాహనంలో కర్నాటక ప్రాంతానికి వెళ్లి మద్యం కొనుగోలు చేసి ఆంధ్రలో విక్రయిం చేందుకు తీసుకు వస్తున్నాడు. మార్గమధ్యంలో ని రాయల్పాడు వద్ద ప్రైవేటు బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో గుణశేఖర్ తల, మొండం వేరుపడి దుర్మరణం చెందాడు. రాయల్పాడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతుడి వద్ద దొరికిన ఆదార్ కార్డు ఆధారంగా వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీనివాసపురం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రైతు బజారును తనిఖీ చేసిన జేసీ



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం :** మదనపల్లె వారపు సంత దగ్గర ఉన్న రైతు బజార్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరలో రైతు బజారులో ఏర్పాటు చేయనున్న రైతు, వ్యాపారస్తుల స్టాల్స్ ఎలా ఏర్పాటు చేయాలి, సౌకర్యాలు తదితరాలపై మున్సిపల్ కమిషనర్ ప్రమీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలం లో పర్యటించిన జేసీ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. జేసీ వెంట తహసిల్దార్ ఖాజాబి, తదితరులు ఉన్నారు.

## అక్కినేని కారణ జన్ముడు:తులసి రెడ్డి



**కడప - సూర్య వాస్తవం:** శుక్రవారం నాడు నట సామ్రాట్,పద్మ విభూషణ్,దాదా సాహెబ్ పాల్కేవాలా అవార్డు గ్రహీత స్వర్గీయ అక్కినేని నాగేశ్వర రావు శత జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి ఆయనను స్మరించుకున్నారు. అక్కినేని విలక్షణమైన నటుడు.కారణ జన్ముడనీ కొనియాడారు. దాదాపు 255 సినిమాలలో నటించారు. దేవదాసు, ప్రేమనగర్, ప్రేమాభిషేకం, దసరా బుల్లోడు మిస్సమ్మ లాంటి సినిమాలలో అక్కినేని నటన నభూతో న భవిష్యత్. ఆయన ఒక గ్రంథాలయం. జీవించి సాధించు - మరణించి జీవించు అన్నది ఆయన సందేశం. అక్కినేని జీవితం భావితరాలకు మార్గదర్శకమని ఆయన తెలిపారు.


## ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్‌లలో డి.ఎన్.సి.సి తనిఖీలు



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి), ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలో ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణాకు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో డి.ఎన్.సి.సి అధికారులు, టూ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

### గణేష్ ఉత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యదర్శిగా

# గోవర్ధన్ నాయుడు ఎంపిక



**పత్తికొండ-సూర్య వాస్తవం:** పట్టణంలోని కొత్తపేట శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయంలో శుక్రవారం వినాయక మిత్రమండలి సభ్యులు,సంఘం నాయకుల ఆధ్వర్యంలో గోవర్ధన్ నాయుడు ను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అనంతరం వీరు మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన వ్యక్తికి వినాయక జిల్లా కమిటీలో ప్రాధాన్యం కల్పించడం చాలా హర్షించదగ్గ విషయం అని, జిల్లా వ్యాప్తంగా శ్రీ గణేష్ ఉత్సవాలు నిర్వహించిన అనంతరం కర్నూలు జిల్లా వినాయక ఉత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యదర్శిగా మన పత్తికొండ ప్రాంతవాసి గోవర్ధన్ నాయుడును కమిటీలో ప్రకటించడం చాలా సంతోషకరమని,ఈ సదవకాశాన్ని పత్తికొండ ప్రాంతానికి ఇచ్చిన కర్నూలు జిల్లా గణేష్ ఉత్సవ సమితి కమిటీ పెద్దలకు ప్రత్యేకించి మా పత్తికొండ నియోజకవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా నాయకత్వం నాపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు మన ప్రాంతంలో రాబోవు వినాయక ఉత్సవాలకు అందరినీ కలుపుకొని, అందరితో చర్చించి, సామరస్యంగా, శాంతియుతంగా, వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా సహకరిస్తానని గోవర్ధన్ నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు రిటైర్డ్ టీచర్ వీరాస్వామి, రామాంజనేయులు, ఏవి నాయుడు, అడ్వకేట్ రాజశేఖర్ నాయుడు, రామకృష్ణ, మారెళ్ళ అంజి, వార్డెన్ రమేష్, కౌలుట్లయ్య, నాగరాజు, బిటి సుక్కప్ప, చిన్న మరియు వినాయక విగ్రహ మండప నిర్వహకులు బిటి పవన్, వినయ్, రాయల్ పవన్, సాయి, మధు, నవీన్, రాఘవేంద్ర, ముద్దన్న తదితరులు పాల్గొన్నారు.

### సీఎం ఆశయాలకు


# అనుగుణంగా పనిచేస్తా

### - ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హొసూరు గ్రామంలో టిడిపి వంద రోజుల పాలనపై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పాల్గొన్నారు. వందరోజుల టిడిపి పాలన పై ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి చంద్రబాబునాయుడు వంద రోజులు పరిపాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చంద్రబాబునాయుడు పరిపాలన చాలా బాగుందని సీఎం చంద్రబాబు విజన్ సూపర్ అని. ఆయన ఆలోచనలు దశాబ్దం ముందుంటాయి అని తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ మాట్లాడుతూ 2047 నాటికి ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారు. ఆయన ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా మేము కూడా పనిచేస్తాం అని ఎమ్మెల్యే అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలి అని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతారని ఇప్పటికే పెన్షన్ పథకం త్వరలో దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, బత్తిన లోకనాథ్, రామానాయుడు, చెక్క గోపాల్ కృష్ణ, పందికోన సుధాకర్, బలరాముడు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో పడి జీవితాలు నాశనం



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** యువత గంజాయి డ్రగ్స్ మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని డి.ఎస్.పి వెంకట్రామయ్య అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో అక్రమంగా గంజాయి సరఫరా జరుగుతోందని, గంజాయి సరఫరా చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.యువకుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికలను గమనించాలన్నారు.చెడు వ్యసనాలు అలవాటు పడే యువతను చైతన్యవంతం చేసి గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలిస్తామన్నారు.రాష్ట్రంలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి డీజీపీ ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ ను నియమించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.జయన్న,రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్నాం

❖ ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ చేసుకుంటుంది

❖ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి 20:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కోవెలకుంట్ల మండలం గులదుర్తి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం – ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గ్రామ సర్పంచు, తాసిల్దారు, ఎంపీడీఓ, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం రహిమాన్ పురం గ్రామంలో కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం మండ్లె గ్రామంలో గిత్త జయ సూర్య ఇది మంచి ప్రభుత్వం – ప్రజావేదిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగాపనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. గత ప్రభుత్వం కంతుల వారీగా చెల్లించిన రీతిలో కాకుండా రెండవ నెల పెంచిన రు.1000 కలిపి మొత్తం 4000 రూపాయల పెన్షన్ అందజేశామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. త్వరలో బనగానపల్లి నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్ల ప్రారంభానికి వేగంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి వివరించారు. భూ తగాదా సమస్యలను ప్రజలు రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రతి సోమవారము అర్జీల రూపంలో వినతులు స్వీకరించి ప్రాధాన్యత క్రమంలో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా వేదికలో భూసార పరీక్షల నిర్వహణపై పలువురు రైతులు మంత్రిని కోరగా పరీక్షలకు సంబంధించి అగ్రికల్చర్ టెస్టింగ్ ప్రయోగశాలలో పరికరాల ఏర్పాటుకు 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా రైతులకు వివరించారు. గులదుర్తి గ్రామంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామంలో సమస్యలపై లేవనెత్తిన అంశాలపై మంత్రి ప్రస్తావిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా కాలువలో కూడిక తీయడం, పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టడం, రహదారుల గుంతలను పూడ్చడం తదితర ప్రజా అవసరాలసమస్యలన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకుం టున్నామన్నారు. గుల్లదుర్తి గ్రామంలో వెయ్యి ఇళ్ళు, 3500 మంది జనాభా ఉందని ప్రజల ఆకాంక్షలు, అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజలు మంత్రికి వివరించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పొలం పిలుస్తోంది గోడపత్రికను, ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను మంత్రి, కలెక్టర్ ఆవిష్కరించారు.

# విజయవంతంగా ఎడిటర్స్ మీడియా ఫ్రెండ్స్ మీట్

■ రాష్ట్ర స్థాయి సమావేశం కార్యాచరణకు సిద్ధం కావాలని పిలుపు

■ దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రంగా తిరుపతిలో సెంట్రల్ ఎడిటర్స్ భవననిర్మాణమే ధ్యేయం

■ సెంట్రల్ ఎడిటర్స్ భవన్ కు లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన బిజెపి రామకృష్ణ

■ రూ.50 వేలు ప్రకటించిన బహుజన టైమ్స్ అధినేత దుర్గాప్రసాద్



**ఆదోని (సూర్య వాస్తవం ) :** చిన్న పత్రికల సంపాదకులు ఐకమత్యంతో ముందుకు రావాలని, హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటాలకు సిద్ధం కావాలని సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ కార్యనిర్వాహకులు రాజా నరేశ్ కుమార్ యాదవ్, విజయం సంకల్పం ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం ఆదోని పట్టణంలోని స్థానిక పత్రిక కార్యాలయంలో జిల్లాస్థాయి పత్రికా యజమానుల ఫ్రెండ్లీ మీట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్రిక ఎడిటర్స్ వ్యవస్థాపకులు విజయసంకల్పం ప్రసాద్ వ్యవస్థాపక అధ్యక్షులు సూర్యబెల్స్ ఎడిటర్ రాజా నరేష్ యాదవ్ పాల్గొన్నారు. సెంట్రల్ ఎడిటర్స్ మీడియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న ఎడిటర్స్, ఫ్రెండ్స్ మీట్ సమావేశంలో ప్రతి సంపాదకుడు వారి వారి పరిచయంతో వారి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుపుతూ కార్యాచరణపై అభిప్రాయాలు వెల్లడిస్తు, కార్యాచరణపై పాలు సూచనలు సలహాలు సూచించారు. ఈ సందర్భంగా నరేష్ యాదవ్, ప్రసాద్, సునీల్ కుమారులు మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలను కలుపుతూ కేంద్ర అనుసంధానంగా, కేంద్ర బిందువుగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన వెంకన్న స్వామి కొలువుదీరిన తిరుపతి కేంద్రంగా సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ స్థలమును సేకరించి భవన నిర్మాణానికి ఐక్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు . అదేవిధంగా ఎడిటర్స్ సంక్షేమ నిధి ఏర్పాటుకు సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ కృషి చేస్తుందని అన్నారు . ఆ దిశగా దక్షిణాది జిల్లాలోని ప్రతియొక్క ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంపాదకులను ఐక్యత చేయుటకు పూనుకున్నామని తెలిపారు. త్వరలో తిరుపతి కేంద్రంగా రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేసేందుకు జోనల్ స్థాయి కమిటీ ద్వారా కార్యచరణ రూపోందించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సు నిర్వహణకు జిల్లాల్లోని ప్రతి ఎడిటర్ తమ వంతు బాధ్యతగా భారీ ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ నిర్మాణానికి ముందుగా తన వంతు విరాళంగా లక్ష రూపాయలను ప్రకటించారు. అలాగే జిల్లాలో నిర్వహించే జోనల్ స్థాయి సమావేశంకు తన సహకారంతో పాటు, భవన్ నిర్మాణానికి ఎల్లపుడూ సహకారాలు ఉంటాయన్నారు. సంపాదక వర్గం వెన్నంటే ఉండి వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు. సెంట్రల్ ఎడిటర్స్ మీడియా కర్నూలు జిల్లా కన్వీనర్, బహుజన టైమ్స్ సంపాదకులు దుర్గా ప్రసాద్ రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటుకు, భవన్ నిర్మాణం కోసం యాభై వేల రూపాయలను ప్రకటించారు. అలాగే దక్షిణాది రాష్ట్రాలలో కూడా తాను పర్యటించి భవన్ నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర స్థాయి సమావేశంకు విజయవంతంకు భారీ ప్రచారం నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్రిక సంపాదకులు జన సంచలనం సద్దాం హుస్సేన్, ప్రజాక్షేత్రం గోవర్ధన్ నాయుడు, సూర్య ప్రతిమ నాగ లింగన్న, సువర్ణ పత్రిక ఈరన్న, సీమ రత్నం రామాంజనేయులు, మౌర్య టైమ్స్ లక్ష్మన్న, కే టీవీ పెద్దబాబు, టీవీ19 లక్ష్మీనారాయణ శెట్టి, జెపి టీవీ రాజు, నలివేలు ఎక్స్ప్రెస్ శ్రీరాములు, టుడే పల్లె సాక్షి లింగమూర్తి, తదితరులు హాజరయ్యారు.

## తెలుగుదేశం పార్టీతోనే..

# ప్రజలకు సంక్షేమ పథకాలు

**- రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్**





**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి**
టీడీపీ ది పేదల సంక్షేమ ప్రభుత్వమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల నూనెపల్లె వాటర్ ట్యాంక్ దగ్గర ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంద్యాల నియోజకవర్గం నూనెపల్లె వాటర్ ట్యాంక్ దగ్గర నుంచి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి మంత్రి ఫరూక్ శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లు రూ.3000 నుంచి ఒకే సారి రూ.4000 లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచి అత్యంత సాహోపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారన్నారు . ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారని . విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల 437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి టీడీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ నీ ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు.

పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్ లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు . పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వం అన్నారు .అదే విధంగా నంద్యాల నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గ్రామానికి శ్మశానం , త్రాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జగన్ పాలనలో ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని దుస్థితి.జగన్ పాలనలో అన్ని రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి గత ఐదేళ్ల లో సాగిందని అన్నారు. జగన్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజల ఆస్తులను కొట్టేయాలని ప్లాన్ వేశాడని. అది ఎన్నికల్లో పూర్తిగా బెడిసి కొట్టి ప్రజలు వైసిపి నీ తరిమి కొట్టారన్నారు . చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా విజయవాడ వరద బాధితులను ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , స్పెషల్ ఆఫీసర్ (పిడి) , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీదేవి , జైనాబి , నాగార్జున , మాజీ కౌన్సిలర్లు వాకా శివ శంకర్ యాదవ్ , కృపాకర్ , వాకా వరప్రసాద్ యాదవ్ , మంజుల సుబ్బరాయుడు , గుద్దేటి వెంకటేశ్వర్లు , కొట్టాల శివ నాగిరెడ్డి , నూనెపల్లె జెపి , బ్యాంకు తిమ్మయ్య , వడ్డె జనార్ధన్ , షేక్ మున్నా , సాయిరాం , జోసెఫ్ , సంపంగి రామకృష్ణ , విజయ గౌరీ , నాగ రత్నమ్మ , సుంకన్న , రవి , భారతి మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కట్టుకథలు చెప్పే

# జగన్‌కు వాస్తవాలు రుచించవు

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** ల్యాబ్‌లో సాక్ష్యాధారాలతో సహా నెయ్యిలో జంతువుల కొవ్వు వాడారన్న విషయం బట్టబయలైనా జగన్ తీరులో మార్పు రాలేదని, కొవ్వు కట్టుకథ అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ల్యాబ్ నివేదికలు కట్టుకథలా.. జంతువుల అవశేషాలు కట్టుకథలా? చేపనూనె, పందికొవ్వు ఉండడం కట్టుకథా? కట్టుకథలు చెప్పడం ఒక్క జగన్ రెడ్డికే చెల్లిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం ఎంపీ బైరెడ్డి శబరి పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ పాపాలను కడిగేవాడు, కోరిన కోర్కెలు తీర్చేవాడు తిరుమల తిరుపతిపై కొలువుదీరిన శ్రీనివాసుడుఅని,ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో రోజుకు 30వేలు-40వేల మంది దర్శించుకుంటారని, వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు నెలల తరబడి వేచిచూస్తారని, భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి లడ్డూ ప్రసాదం తీసుకుని, దాన్ని ఇంటికి తీసుకెళ్లి పూజ చేసి అందరికీ భక్తులు పంచుతారని అన్నారు. హిందువులు గోమాతను దేవతగా కొలుస్తారని, దేవుడితో సమానమైన గోమాంసం నూనెను లడ్డూలో వాడడం దుర్మార్గం అని, అత్యంత పాపం అన్నారు. తిరుమల తిరుపతి లడ్డూలో వాడే నెయ్యి కల్తీ చేయడం కంటే మరొక పాపం ఉండదని, ఈ పాపం జగన్మోహన్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వానిదేనని ఆమె ఆరోపించారు. హిందుత్వాన్ని నమ్మనివాళ్లు, హిందువులు కాని వాళ్లు అయినటువంటి వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను జగన్ చైర్మన్ గా చేశాడమే ప్రధాన పొరపాటు అని విమర్శలు చేశారు.వెంకటేశ్వరస్వామి ఓ నల్లరాయి అని, ఏడు కొండలు ఎందుకు? ఐదు కొండలు చాలు అని చెప్పి ఒక జీఓను వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని, 1857లో సిపాయిల తిరుగుబాటు సమయంలో బ్రిటీషు వాళ్లు వాడే బుల్లెట్లకు గోమాంసం ఉందని తెలిసి బ్రిటీషు వారిపై విపరీతమైన తిరుగుబాటు మొదలైన ఘట్టం భారతదేశ చరిత్రలో ఉందని,నేడు వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో గోమాంసం ఆనవాళ్లు, చేపనూనె ఉంది అంటే ఏం అనుకోవాలి?గత ఐదేళ్లలో హిందూ దేవాలయాలకు గౌరవం, విలువ ఇవ్వని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని అన్నారు. శ్రీశైలం లడ్డూలో చికెన్ ఎముక వైసీపీ పాలనలో కనిపించిందని నేను చెబితే ఎవరూ పట్టించుకోలేదని, దేవాలయాలు ఇంకా ఎందుకున్నాయి? మన దేవుళ్లు ఎందుకు ఉన్నారు? అని నాకు అనిపిస్తోందని, తిరుమల లడ్డూను కల్తీ చేసిన వారికి ఉరితీసినా తప్పుకాదు అని, ముఖ్యమంత్రి చంద్రబాబు కఠిన శిక్ష వేస్తారని ఆశిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుపతి లడ్డూ క్వాలిటీ ఎలా ఉందని ల్యాబ్ టెస్టుకు పంపారు అంటే సీఎం చంద్రబాబు చిత్తశుద్ధిని మనం అర్థం చేసుకోవచ్చు అన్నారు.ఇంతకంటే మంచి ప్రభుత్వం ఉంటుందా? ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా లడ్డూను కల్తీ చేసిన వైసీపీ దుర్మార్గులకు కఠిన శిక్ష పడాలని నేను కోరుకుంటున్నానని ఎంపీ శబరి అన్నారు.

## 100 రోజుల్లో...1000 రోజుల ప్రగతి

- కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజులు రెడ్డి



**ప్రొద్దుటూరు -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 20:** టిడిపి- జనసేన -బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 1000 రోజుల ప్రగతి సాధించి ప్రజా మన్ననలు పొందడం జరిగిందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రొద్దుటూరు పార్టీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారంప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె గ్రామ పంచాయితీ లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులతో కలసి ప్రజలకు వివరించారు. అనంతరం దొరసానిపల్లె గ్రామ కూడలిలో నిర్వహించిన ప్రజావేదిక బహిరంగ సభలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ ప్రసంగించారు.ఐదేళ్ల జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతిపాలు అయిందని ధ్వజమెత్తారు. సైకో ప్రభుత్వాన్ని ప్రజలంతా సాగనంపారని, అధికారంలోకొచ్చిన కేవలం 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా రంజక పాలన సాగించిన విషయాన్ని ప్రజలంతా హర్షద్వానాలతో స్వాగతిస్తున్నారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అంటూ అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తుండడం తో తమపై బాధ్యత మరింత పెరిగిందని,ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పటిష్టమైన కార్యాచరణ తో వచ్చే ఐదేళ్లలో ప్రపంచమంతా రాష్ట్రం వైపు చూసేలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, దొరసాని పల్లె సర్పంచ్ ఆరవ ఈశ్వరమ్మ,స్థానిక నాయకులు పాతకోట భాస్కర్ రెడ్డి,మాడెం సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి,మండల కన్వీనర్ బోడేల బాబులరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు

**అన్న క్యాంటీన్ ప్రారంభం**

ప్రొద్దుటూరులో అన్న క్యాంటిన్ ను నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు స్థానిక విజయకుమార్ సర్కిల్ టిబిరోడ్డు నందు అన్న క్యాంటిన్ ప్రారంభించారు.మొదటి రోజు మధ్యాహ్న భోజనాన్ని టిడిపి నాయకుడు బద్వేలి రవీంద్రారెడ్డి పెద్దనాన్న బద్వేలి రాఘవరెడ్డి జ్ఞాపకార్థం 500 మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. భోజనాల నాణ్యతపై అక్కడ భోజనం చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్న అనంతరం ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య ,మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ,పురపాలక కమిషనరు రఘునాధరెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి ,తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పుస్తకాల వితరణ



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల మండలం అయ్యలూరు, మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో ప్రాథమిక తరగతులు చదివే విద్యార్థులకు జమాతె ఇస్లామీ హింద్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఉర్దూ లాంగ్వేజ్, లెక్కల వర్క్ బుక్కులు వితరణ చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ నంద్యాల శాఖ అధ్యక్షులు అబ్దుల్ సమద్ ముఖ్య అతిథిగా హాజరై మెటీరియల్ పంపిణీ చేసారు. హెచ్ యం అబ్దుల్ అజీజ్, సమగ్ర శిక్ష ఉర్దూ మానిటరింగ్ ఆఫీస్ యూనూస్ బాషా ఖురేషి, పాఠశాల విద్యా కమిటి చైర్మెన్ ఎస్.మాలన్, ఖిద్మత్ బ్యాంకు మేనేజర్ ఫయాజ్, గోల్డెన్ బేకరి ముస్తఫా, షఫీ, యూనూస్ ఉపాధ్యాయులు కలీముల్లా, షబానా పర్వీన్,అఖిల బాను నాగరాజు, నాసిరా , విధ్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )